జాతీయ తెలుగు దినపత్రిక

NIZAMABAD EDITION

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ | శుక్రవారం 6 నవంబర్ 2026 | సంపుటి : 16 | సంచిక : 207 | పేజీలు : 8 | వెల : 1/-

RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం | ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 | సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 | చంద్రాస్తమయం: 5.20 | తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.20 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఉన్న స్టాఫ్ రిపోర్టర్, విలేఖరుల ఇంక్రిమెంట్లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

గడువు ముగిసినా.. యథేచ్ఛగా రాళ్ల పేల్చివేత

ఇష్టానుసారంగా కంకర క్వారీలు



నిజామాబాద్

జిల్లాలో కంకర క్వారీల్లో నిబంధనల ఉల్లంఘన యథేచ్ఛగా సాగుతోంది. ఎవరికి నచ్చిన విధంగా వారు కంకర తవ్వేసుకుంటున్నారు. మొత్తం 21 కంకర క్వారీలు ఉండగా ఇందులో కొన్నింటికి లీజు గడువు ముగిసింది. అయినా తవ్వకాలు ఆగడం లేదు. ఎప్పుడైతే గడువు ముగిసిందో అప్పటి నుంచి తవ్వకాలు నిలిపివేయాలి. ఎలాంటి వ్యాపారం చేయరాదు. నవీకరణ దరఖాస్తులను అధికారులకు సమర్పించి వారి పనులు వారు చేసుకుంటున్నారు. మరి కొందరు ఈటీఎస్(ఎలక్ట్రానిక్ టోటల్ సిస్టమ్) సర్వేలో క్వారీల నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలింది. ఆయా క్వారీలకు అధికారులు రూ.26 కోట్ల జరిమానా విధిస్తూ తాఖీదులు జారీ చేశారు. క్వారీ యాజమాన్యాలు జరిమానాలు చెల్లించడానికి ఆసక్తి చూపడం లేదు. వన్‌టైం సెటిల్‌మెంట్ విధానం ద్వారా చెల్లించాలని సూచించినా స్పందించలేదు. కామారెడ్డి నియోజకవర్గంలోని ఓ కంకర క్వారీ లీజు గత ఏడాది ముగిసింది. పది నెలలుగా అలాగే నడిపిస్తున్నారు. యాజమాన్యం నవీకరణ దరఖాస్తు పెట్టుకుందని అధికారులు ప్రజలకు వివరణ ఇస్తున్నారు. నిబంధనల ప్రకారం అనుమతి వచ్చిన తర్వాతే పనులు ప్రారంభించాలి. నిర్వాహకుడు రాత్రి 8 నుంచి 11 గంటల మధ్యలో బండరాళ్లను బ్లాస్టింగ్ చేయిస్తున్నాడు. సమీపంలోని వ్యవసాయ బోరు మోటార్లు దెబ్బతింటున్నాయి. కొన్ని బావులు కూలిపోతున్నాయి. పరిసర గ్రామాల్లో పెంకుటిళ్ల నుంచి మట్టిరాలుతుందని బాధితులు పేర్కొంటున్నారు'

సమాచారం ముందే తెలుస్తుందా..?

అధికారులు క్వారీల తనిఖీలకు వెళ్తే కొందరు యజమానులకు ముందే సమాచారం తెలుస్తోంది. ఆ మేరకు జాగ్రత్త పడుతున్నారు. ఆ రోజు క్వారీలో పనులు జరగకుండా చూసుకుంటున్నారు. ఎలాంటి క్రయవిక్రయాలు నిర్వహించడం లేదని పేర్కొంటున్నారు. ఈ సమాచారం జిల్లా కేంద్రం నుంచే బయటకు వెళ్తుందని సమాచారం. క్వారీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు వచ్చినా ఎవరూ పట్టించుకోవడం లేదు.

పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలో భారీ విద్యార్థి ప్రదర్శన



పేదలు, మహిళలు, రైతుల సంక్షేమానికి పెద్దపీట

ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి

సిరికొండ మండల అభివృద్ధికి రూ.10 కోట్లతో పలు పనులకు శంకుస్థాపనలు

మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

సిరికొండ మహిళా సమాఖ్యకు రూ.2.02 కోట్ల విలువైన చెక్కు అందజేత

నియోజకవర్గంలో ఇప్పటికే 3 వేల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు

విద్య, రహదారులు, క్రీడా ప్రాంగణాలు, మహిళా సంక్షేమానికి నిధులు



సిరికొండ, ప్రజా జ్యోతి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి విషయంలో ప్రభుత్వం ఎక్కడా వెనక్కి తగ్గడం లేదని స్పష్టం చేశారు. గురువారం సిరికొండ మండలంలో సుమారు రూ.10 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు, భూమిపూజ కార్యక్రమాలు నిర్వహించారు.



నిబంధనలు పాటించని ఆసుపత్రులపై చర్యలు

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 5 (ప్రజా జ్యోతి): ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించే ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం కలెక్టర్ అధ్యక్షతన క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్టు అమలుపై సమావేశం జరిగింది. జిల్లాలో ప్రైవేట్ ఆస్పత్రుల రిజిస్ట్రేషన్లు, రెన్యూవల్స్ గురించి కలెక్టర్ సమీక్షించారు. ప్రతి ఆసుపత్రి తప్పనిసరిగా జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కింద రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వహణ తీరు పట్ల ప్రత్యేక పర్యవేక్షణ జరుపుతూ, నిబంధనలు పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. అన్ని నిబంధనలు పాటించే ఆసుపత్రులకే అనుమతులు, రెన్యూవల్స్ చేయాలని సూచించారు. క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ నిబంధనలు పాటించని ఆసుపత్రులకు అనుమతులు మంజూరు చేయకూడదని, నిబంధలకు అనుగుణంగా సదుపాయాలు కలిగి ఉన్న వారికి నిర్దేశిత గడువులోపు అనుమతులు మంజూరు చేయాలని, ఈ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరగాలని, ఎవరైనా అవకతవకలకు ఆస్కారం కల్పించినట్లు ఫిర్యాదులు వస్తే ఎంతమాత్రం ఉపేక్షించబోమని, బాధ్యులైన అధికారులు, సిబ్బందిని ఉద్యోగాల నుండి తొలగించేందుకు కూడా వెనుకాడబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏవైనా ఆసుపత్రులు రిజిస్ట్రేషన్ లేకుండా కొనసాగుతున్నట్లు అయితే వెంటనే నిర్వాహకులకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా, ప్రభుత్వం రూపొందించిన కొత్త నిబంధనలపై ఆసుపత్రుల నిర్వాహకులు అవగాహన పెంపొందించుకుని, వాటిని తుచ తప్పకుండా పాటించేలా చూడాలన్నారు. పార్కింగ్ ఏరియా, అగ్ని ప్రమాద నివారణ జాగ్రత్తలు వంటివి విధిగా పాటించాలని, అన్ని ఆసుపత్రుల్లో వైద్య రుసుముల వివరాలతో కూడిన బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఆర్.ఎం.పి.వైద్యుల పట్ల నిఘా పెంచి అర్హత లేకుండా ఆసుపత్రులు నిర్వహిస్తున్న వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కాగా, రోడ్డు ప్రమాద బాధితులకు పీ.ఎం రాహత్ పథకం కింద తక్షణ వైద్య సేవలు అందించేందుకు

గూడెంలో దూడలకు నట్టల నివారణ మందుల పంపిణీ

పశువుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమం

కామారెడ్డి రూరల్, నవంబర్ 5 (ప్రజాజ్యోతి) కామారెడ్డి మండలం గూడెం గ్రామంలో పశువుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా దూడలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పశువులు ఆరోగ్యంగా ఉండటంతో పాటు వాటి ఎదుగుదల మెరుగుపడేందుకు నట్టల నివారణ మందులు వేయడం ఎంతో అవసరమని ఈ సందర్భంగా తెలిపారు. గ్రామంలోని దూడలకు పశువైద్యుల ఆధ్వర్యంలో నట్టల నివారణ మందులను అందజేశారు. పశువుల ఆరోగ్యంపై రైతులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, క్రమం తప్పకుండా పశువైద్యుల సూచనల మేరకు అవసరమైన మందులు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్, వెటర్నరీ వైద్యులు ప్రవీణ్, గ్రామ ప్రజలు, పశుపోషకులు తదితరులు పాల్గొన్నారు.

చెట్ల పాదల్లో అప్పుడే పుట్టిన పసికందు..

గొర్రెల కాపర్ల అప్రమత్తతతో తప్పిన ప్రాణాపాయం --

శిశువును రక్షించిన పోలీసులు



కామారెడ్డి రూరల్ నవంబర్ 5 ప్రజా జ్యోతి కామారెడ్డి జిల్లాలో హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. అప్పుడే జన్మించిన పసికందును చెట్ల పొదల్లో వదిలేసి వెళ్లిన ఘటన దొమకొండ మండల గ్రామ శివారులో కలకలం రేపింది. మానవత్వాన్ని ప్రశ్నించే ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.వివరాల్లోకి వెళితే.. దొమకొండ మండలంలోని ఓ గ్రామ శివారులో గొర్రెలు కాస్తున్న కాపర్లకు చెట్ల పొదల నుంచి పసికందు ఏడుపు వినిపించింది. దీంతో అనుమానం వచ్చిన వారు వెంటనే అక్కడికి వెళ్లి చూడగా, అప్పుడే పుట్టిన శిశువు కనిపించింది. దీంతో ఏమాత్రం ఆలస్యం చేయకుండా పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని శిశువును రక్షించారు. గొర్రెల కాపర్లు సమయస్ఫూర్తితో స్పందించడంతో పసికందుకు ప్రాణాపాయం తప్పింది.

పీఎం-ఏజేఏవై సర్వేకు ఇస్రోజివాడి ఎంపిక

గ్రామాభివృద్ధికి బాటలు వేసేలా సర్వే

ఉప సర్పంచ్ సిద్ధం స్వామి



కామారెడ్డి రూరల్, నవంబర్ 5 (ప్రజాజ్యోతి) కామారెడ్డి మండలం ఇస్రోజివాడి గ్రామానికి కేంద్ర ప్రభుత్వ పీఎం-ఏజేఏవై పథకం సర్వేలో అవకాశం లభించడం పట్ల ఉప సర్పంచ్ సిద్ధం స్వామి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో రెండు రోజులపాటు సర్వే నిర్వహించారు. గ్రామంలోని కుటుంబాల సామాజిక, ఆర్థిక పరిస్థితులు, మౌలిక సదుపాయాలు, అవసరమైన అభివృద్ధి పనుల వివరాలను సేకరించారు. ఈ సర్వే ద్వారా గ్రామానికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సదుపాయాలు కల్పించేందుకు అవకాశం ఉంటుందని సిద్ధం స్వామి తెలిపారు. ప్రతి కుటుంబం సర్వే బృందానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు నవనీత, మాధవీలత, ఆశా వర్కర్లు సిద్ధం సావిత్రి, గ్రామ ప్రజలు దుబ్బాక రాజయ్య, మదాని రాజయ్య, , గ్రామస్తులు పాల్గొన్నారు.

వ్యక్తిగత జీవనోపాధుల రుణ దరఖాస్తుల ఆన్‌లైన్ విధానంపై శిక్షణ

ఐదు మండలాల వీఓఏలు, సీసీలకు అవగాహన కల్పించిన డీపీఎం రాజయ్య



కామారెడ్డి రూరల్, నవంబర్ 5 (ప్రజాజ్యోతి) మహిళా సంఘాల సభ్యులకు వ్యక్తిగత జీవనోపాధుల కల్పనలో భాగంగా అందించే రుణాలను పారదర్శకంగా, సులభతరంగా అందించేందుకు ఆన్‌లైన్ విధానంపై సంబంధిత సిబ్బందికి ప్రత్యేక అవగాహన కల్పించారు. కామారెడ్డి మండల సమాఖ్య కార్యాలయంలో ఐదు మండలాలకు చెందిన వీఓఏలు (వి వో ఏ), కమ్యూనిటీ కోఆర్డినేటర్లకు (సి సి) వ్యక్తిగత జీవనోపాధుల రుణ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధానంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డీపీఎం రాజయ్య మాట్లాడుతూ వ్యక్తిగత జీవనోపాధుల రుణాల కోసం సభ్యుల నుంచి స్వీకరించే దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఏ విధంగా నమోదు చేయాలి, దరఖాస్తులో పొందుపరచాల్సిన వివరాలు, సంబంధిత సమాచారాన్ని ఏ విధంగా అప్‌లోడ్ చేయాలి అనే అంశాలను వివరంగా తెలియజేశారు. దరఖాస్తుల నమోదు సమయంలో ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అర్హులైన సభ్యులకు రుణ సదుపాయం అందేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఆన్‌లైన్ విధానంపై పూర్తి అవగాహన కలిగి ఉండటం ద్వారా దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం కావడంతో పాటు పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో మహిళా సంఘాల సభ్యులకు సరైన సమాచారం అందించి, వారి జీవనోపాధుల అభివృద్ధికి సిబ్బంది సహకరించాలని పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో బీబీపేట, మాచారెడ్డి, రాజంపేట, తాడ్వాయి, దోమకొండ, కామారెడ్డి మండలాలకు చెందిన ఏపీఎంలు రాజారెడ్డి, శ్రీనివాస్, సీఆర్‌పీలు మౌనిక, నిఖితతో పాటు గంగారెడ్డి, రాజారెడ్డి, సాయిలు, ప్రసాద్, వెంకట్ గౌడ్, దేవరాజ్ గౌడ్, కృష్ణాంజలి, రాజయ్య, అంజగౌడ్, దుర్గాదాస్ తదితరులు పాల్గొన్నారు.

గన్నారంలో సీసీ డ్రైనేజీ, కల్వర్టు ప్రారంభం



ఇందల్వాయి(ప్రజా జ్యోతి) నవంబర్. 5 ఇందల్వాయి: మండలంలోని గన్నారం గ్రామపంచాయతీ పరిధిలో రూ.4 లక్షల నిధులతో నిర్మించిన సీసీ డ్రైనేజీ, కల్వర్టును గ్రామ సర్పంచ్ సుజాత శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సుజాత శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి వార్డులో మురుగునీటి సమస్య పరిష్కారానికి సీసీ డ్రైనేజీల నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తామని సర్పంచ్ సుజాత శ్రీనివాస్ అన్నారు.

కిడ్స్ పార్క్ పాఠశాల విద్యార్థినిని ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



సిరికొండ, ప్రజా జ్యోతి సిరికొండమండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా కిడ్స్ పార్క్ పాఠశాలకు చెందిన విద్యార్థిని భారతమాత వేషధారణలో కనిపించడంతో ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆమెను ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. అనంతరం "భారతమాతకు జై" అంటూ నినాదం చేశారు. ఎమ్మెల్యే చూపిన ఆప్యాయతకు విద్యార్థిని సంతోషం వ్యక్తం చేసింది. ఈ చిన్నారితో ఎమ్మెల్యే ఆప్యాయంగా మెలిగిన తీరు అక్కడున్న వారిని ఆకట్టుకుంది. ఈ సంఘటన క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

బోధన్ బస్తీ దవాఖానలో ఆశా కార్యకర్తలకు సమగ్ర శిక్షణలి



బోధన్ బస్తీ దవాఖానలో ఈరోజు సాలూరా, పెగడపల్లి మరియు బోధన్ అర్బన్ ప్రాంతాలకు చెందిన ఆశా కార్యకర్తలకు సమావేశం నిర్వహించడం జరిగింది. జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ టీమ్ (PODTT) డా. అంజనా గారు ఈ సమావేశాన్ని నిర్వహించి, ఆశా కార్యకర్తలకు ఆశా సపోర్టివ్ సూపర్విజన్‌తో పాటు సమగ్ర శిక్షణ అందించారు. ఈ శిక్షణలో మాతా శిశు ఆరోగ్యం (వీజన), వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం (Immunization), లింఫాటిక్ ఫైలేరియాసిస్ నిర్మూలన కార్యక్రమం (LCDC), అసంక్రమిత వ్యాధుల నివారణ మరియు నియంత్రణ కార్యక్రమం (NCD), కాలానుగుణ వ్యాధులపై అవగాహన, నివారణ చర్యలు మరియు ఇతర ప్రజారోగ్య కార్యక్రమాల గురించి వివరించారు. ప్రతి గర్భిణీని ముందుగానే గుర్తించి, గర్భధారణ ప్రారంభ దశలోనే ూచీజ నమోదు చేయాలని, వారికి అవసరమైన ఆరోగ్య సేవలు అందించాలని సూచించారు. తల్లి, బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడుతూ సుఖ ప్రసవం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే, కాలానుగుణ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వ్యాధుల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, చీజణల గుర్తింపు మరియు సంబంధిత ఆరోగ్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిక్షణ బృందం (PODTT), బోధన్ ణ్ణవీడనూ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మోషంపూర్ లో పేరెంట్ , టీచర్స్ మీటింగ్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 05 (ప్రజా జ్యోతి) విద్యార్థుల విద్యా ప్రగతివిద్యార్థుల హాజరుచదవడం, రాయడం, గణిత నైపుణ్యాలు. విద్యార్థుల క్రమశిక్షణ హోంవర్క్ మరియు క్లాస్‌వర్క్,పరీక్షల ఫలితాలు విద్యార్థుల ప్రవర్తన మరియు వ్యక్తిత్వ వికాసం. బలహీన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ. తల్లిదండ్రుల సహకారం మరియు బాధ్యతలు. విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యాలు.
ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న సౌకర్యాలు. ఉపాధ్యాయులు--తల్లిదండ్రుల మధ్య సమన్వయం. "ప్రతి విద్యార్థి ప్రగతిలో ఉపాధ్యాయుడి పాత్ర ఎంత ముఖ్యమో, తల్లిదండ్రుల సహకారం కూడా అంతే ముఖ్యం." కార్యక్రమంలో స్కూల్ హెచ్ ఎం శ్రీనివాస్, టీచర్ నాగరాజు , సి అర్ పి మహమూద్, ఏ ఏ పీ సి అధ్యక్షురాలు కళ్లెం మానేవ్వ , పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రూ.3.75 కోట్ల నిధులు మంజూరు

ఎంపీ అరవింద్‌కు, బీజేపీ నాయకులకు మండల అధ్యక్షుడు శ్రీనివాస్ కృతజ్ఞతలు





ఇందల్వాయి:(ప్రజా జ్యోతి) నవంబర్. 5 ఇందల్వాయి మండల పరిధిలోని 10 గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు గదుల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనుల కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.3 కోట్ల 75 లక్షల నిధులు మంజూరు చేయించిన ఎంపీ అర్వింద్‌కు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్‌కు మండల అధ్యక్షుడు జి. శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ నిధులు మంజూరు చేయించడం అభినందనీయమన్నారు. బీజేపీ నాయకుల ప్రత్యేక చొరవతోనే మండలంలోని పది గ్రామాలకు అభివృద్ధి నిధులు అందుతున్నాయని పేర్కొన్నారు.

నిధులు మంజూరైన గ్రామాలు, వివరాలు:

1. అంసన్‌పల్లి -- రూ.45 లక్షలు
2. తిర్మన్‌పల్లి -- రూ.75 లక్షలు
3. గన్నారం -- రూ.60 లక్షలు
4. స్టేషన్ తండా -- రూ.15 లక్షలు
5. సిర్నాపల్లి -- రూ.30 లక్షలు
6. గంగారం తండా -- రూ.15 లక్షలు
7. చంద్రాయన్‌పల్లి -- రూ.45 లక్షలు
8. నల్లవెల్లి -- రూ.15 లక్షలు
9. వెంగల్‌పాడు -- రూ.15 లక్షలు
10. జీకే తండా -- రూ.15 లక్షలు

మండలంలోని గ్రామాల అభివృద్ధికి బీజేపీ ప్రత్యేక దృష్టి సారిస్తోందని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని శ్రీనివాస్ కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపడటం వల్ల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఆయన తెలిపారు. ఈ నిధుల మంజూరుకు కృషి చేసిన ఎంపీ అర్వింద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్‌కు మండల ప్రజల తరఫున మరోసారి ధన్యవాదాలు తెలిపారు.

నీటి పొదుపుతోనే భవిష్యత్తుకు భరోసా



కేసారంకళాజాత బృందం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన

ఇందల్వాయి(ప్రజా జ్యోతి) నవంబర్. 5 ధర్పల్లి మండల కేసారం కలెక్టర్ ఆదేశాల మేరకు ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు, అరితడి పంటల సాగు వైపు రైతులను ప్రోత్సహించడంతో పాటు నీటి సంరక్షణపై కళాజాత బృందం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కళాజాత బృందం సభ్యులు తమ ప్రదర్శనల ద్వారా నీటిని పొదుపుగా వినియోగించాలని, ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు వివరించారు. భూగర్భ జలాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని పంటల సాగులో మార్పులు చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వ సూచనలు, నిర్ణయాలకు అనుగుణంగా రైతులు పంటల ఎంపిక చేసుకోవాలని, నీటి వినియోగం అధికంగా ఉండే వరి సాగుకు బదులుగా అరితడి పంటల సాగుపై దృష్టి సారించాలని కళాజాత బృందం సభ్యులు తమ ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు.

ఎస్‌జీఎఫ్ క్రీడల్లో విజ్ఞానజ్యోతి హైస్కూల్ విజయభేరి



మొత్తం 9 బహుమతులు కైవసం

కమ్మర్‌పల్లి (ప్రజాజ్యోతి) నవంబర్ - 05 - 2026--27 విద్యా సంవత్సరానికి నిర్వహించిన ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీల్లో విజ్ఞానజ్యోతి హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. మొత్తం 9 బహుమతులు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. మార్చ్‌పాస్ట్, జూనియర్ బాలికల వాలీబాల్, సబ్‌జూనియర్ బాలికల వాలీబాల్, సబ్‌జూనియర్ బాలుర వాలీబాల్‌లో ప్రథమ స్థానాలు సాధించారు. జూనియర్ బాలుర వాలీబాల్‌లో ద్వితీయ స్థానం, కోకో, కబడ్డీ విభాగాల్లో నాలుగు తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. విద్యార్థుల విజయానికి పీఈటీ దాత్రిక బాలకుమార్ శిక్షణ, ఉపాధ్యాయుల సహకారం దోహదపడ్డాయని కరస్పాండెంట్ జి. దేవేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు కె. సౌమ్య, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలో భారీ విద్యార్థి ప్రదర్శన





విప్లవ విద్యార్థి ఉద్యమాల ఊపిరి కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ విప్లవ విద్యార్థి ఉద్యమాల ఊపిరి కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ అని పి డి ఎస్ యూ నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ గౌతమ్ కుమార్, జన్నారపు రాజేశ్వర్ అన్నారు.ఎజంపాల చంద్రశేఖర్ ప్రసాద్ 50 ఏళ్ల అమరత్వ స్ఫూర్తి ర్యాలీ బోధన్ పట్టణంలో శక్కర్ నగర్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు పి డి ఎస్ యూ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్. గౌతం కుమార్, జన్నారపు రాజేశ్వర్ లు మాట్లాడుతూ ఫ్రెంచ్ విద్యార్థుల తిరుగుబాటు , నక్సల్బరీ శ్రీకాకుళ ఉద్యమ పోరాటాల వెల్లువలో ఉస్మానియా యూనివర్సిటీలో ఉద్భవించిన పి డి ఎస్ యూ విద్యార్థి సంఘం, ఉస్మానియా యూనివర్సిటీ కేంద్ర ఉన్న విద్యార్థి ఉద్యమాన్ని కామ్రేడ్ జార్జ్ రెడ్డి వారసత్వాన్ని జంపాలా చంద్రశేఖర్ ప్రసాద్ భుజాన వేసుకొని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా సంఘ నిర్మాణాన్ని చేశారని, విద్యారంగ సమస్యలు హక్కుల కోసం పోరాటం చేశారని ,సమానతలు లేని సమాజం కోసం ,శాస్త్రీయ సాధన కోసం ఉద్యమించాడని , పాలకులు ఎమర్జెన్సీ కాలంలో జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ ను హతమార్చారని , ఆయన మరణించి 50 ఏండ్ల గడిచిన ఆయన ఆశయాలు ఇంకా సజీవంగా ఉన్నాయని అన్నారు. నేడు దేశంలో విద్యార్థులు అనేక సమస్యలతో కొట్టు మిట్టడుతున్నారని , ఢిల్లీ బీహార్ లాంటి ప్రాంతాల్లో విద్యార్థుల జెన్ జీ ఉద్యమాలు ఉవ్వెత్తున నడుస్తున్నాయని, ప్రశ్నించే గొంతులపై ఆనాడు నేడు పాలకులు నిర్బంధం నిరంతరం కొనసాగిస్తున్నారని , నిర్బంధాలను ఎదుర్కొంటూ 50 ఏండ్ల విద్యార్థి ఉద్యమంలో విద్యా రంగంలో అనేక మార్పులు జరిగాయని , కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని ఆయన స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ కార్తీక్, సహాయ కార్యదర్శి ప్రిన్స్,కోశాధికారి సాయినాథ్,జిల్లా కమిటీ సభ్యులు పవన్,భవాని, ఆకాష్, హరి కృష్ణ మరియు పి డి ఎస్ యూ నాయకులు హనుమంత్ రెడ్డి, శ్రీకర్, సచిన్,వరప్రసాద్,పుష్పలత, భాను ,తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి చెరువు ఆయకట్టుకు ఈ సీజన్‌లో నీటి విడుదల నిలిపివేత

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితుల అంచనా.

రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలి

కామారెడ్డి రూరల్, నవంబర్ 5 (ప్రజాజ్యోతి) ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎల్లారెడ్డి చెరువు ఆయకట్టు రైతులకు అధికారులు కీలక సూచన చేశారు. ఈ సీజన్‌లో ఎల్లారెడ్డి చెరువు నుంచి ఆయకట్టు పరిధిలోని వ్యవసాయ భూములకు సాగునీటిని విడుదల చేయడం లేదని సదాశివనగర్ మండల వర్క్ ఇన్‌స్పెక్టర్ ఇఫ్తార్ తెలిపారు. వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని చెరువులో అందుబాటులో ఉన్న నీటిని పరిగణనలోకి తీసుకుంటూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. చెరువు కాలువ నీటిపై ఆధారపడి పంటలు సాగు చేసే రైతులు ముందుగానే అప్రమత్తం కావాలని సూచించారు.

నీటి లభ్యతను బట్టి పంటల సాగు

ఎల్లారెడ్డి చెరువు ఆయకట్టు పరిధిలోని వడ్లూరు, ఎల్లారెడ్డి తదితర గ్రామాల రైతులు చెరువు కాలువల ద్వారా సాగునీరు వస్తుందని ఆశించి పంటలు సాగు చేయవద్దని సూచించారు. తమ పొలాలకు అందుబాటులో ఉన్న బోర్లు, బావులు ఇతర నీటి వనరుల లభ్యతను ముందుగానే అంచనా వేసుకొని పంటల సాగుపై నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. నీటి వసతి లేకుండా పంటలు సాగు చేసి రైతులు ఆర్థికంగా నష్టపోకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అధికారులు చేసిన ఈ సూచనలను ఆయకట్టు గ్రామాల రైతులందరూ గమనించి, నీటి లభ్యతకు అనుగుణంగా వ్యవసాయ ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు.

ఈవీఎం గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్



ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 05 (ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ నెలవారీ తనిఖీల్లో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును, భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందితో కలెక్టర్ మాట్లాడి, విధుల నిర్వహణలో ఏవైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈవీఎం గోదాం భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నిరంతరం నిఘా కొనసాగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, తహసీల్దార్ హిమబిందు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజేశ్వర్, ఆర్ అండ్ బి శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

వి.బి.జి. రామ్ జీ పనుల అమలుపై మేట్లకు ప్రత్యేక శిక్షణ

పనుల నిర్వహణలో మేట్లదే కీలకపాత్ర..

బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలి

60 మంది మేట్లకు పనుల విధివిధానాలు, నిర్వహణపై అవగాహన కల్పించిన

ఎంపీడీవో హెప్సీబా రాణి, ఏపీవో అన్నపూర్ణ



కామారెడ్డి రూరల్, నవంబర్ 5 (ప్రజాజ్యోతి) గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పనులను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా వి.బి.జి. రామ్ జీ పనులను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేసేందుకు మేట్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో సుమారు 60 మంది మేట్లతో పాటు వి.బి.జి. రామ్ జీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో హెప్సీబా రాణి, ఏపీవో అన్నపూర్ణ మేట్లకు వి.బి.జి. రామ్ జీ పనులకు సంబంధించిన వివిధ అంశాలపై సమగ్రంగా వివరించారు. క్షేత్రస్థాయిలో పనులు చేపట్టే విధానం, పనుల నిర్వహణలో మేట్లు పాటించాల్సిన నిబంధనలు, వారికి అప్పగించిన బాధ్యతలు, పనుల పర్యవేక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి పనిని ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శ కాలకు అనుగుణంగా నిర్వహించాల్సిన అవసరాన్ని వివరించారు.

మేట్ల పాత్ర ఎంతో కీలకం

గ్రామాల్లో ఉపాధి పనుల అమలులో మేట్ల పాత్ర అత్యంత కీలకమని ఈ సందర్భంగా అధికారులు వివరించారు. పనులకు వచ్చే కూలీలకు అవసరమైన సమాచారం అందించడం, పనుల నిర్వహణలో సమన్వయం పాటించడం, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావడం వంటి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. శిక్షణలో తెలుసుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో ఆచరణలో పెట్టాలని తెలిపారు.

పనుల్లో నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యత

వి.బి.జి. రామ్ జీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టే పనులు ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని, పనుల అమలులో నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులు సూచించారు. మేట్లు తమకు అప్పగించిన విధులను నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతతో నిర్వహించాలని, అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. మండల పరిధిలోని గ్రామాల్లో వి.బి.జి. రామ్ జీ పనులు సజావుగా సాగేందుకు మేట్లకు అవసరమైన అవగాహన కల్పించడంలో భాగంగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హెప్సీబా రాణి, ఏపీవో అన్నపూర్ణ, వి.బి.జి. రామ్ జీ సిబ్బంది, మండలంలోని 60 మంది మేట్లు పాల్గొన్నారు.

హైరిస్క్ గర్భిణీలను ముందస్తుగా గుర్తించాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 05 (ప్రజా జ్యోతి) మాతృ మరణాల నివారణకు హైరిస్క్ గర్భిణులను ముందస్తుగా గుర్తించి, తగిన వైద్య సేవలు అందించాలి ప్రతి గర్భిణీని 12 వారాల్లోపు నమోదు చేయాలి -- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సుధీర జిల్లాలో మాతృ మరణాలను పూర్తిస్థాయిలో నివారించేందుకు హైరిస్క్ గర్భిణులను ముందుగానే గుర్తించి, వారికి అవసరమైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ (ఎంసీహెచ్) డాక్టర్ సుధీర సూచించారు. గురువారం కామారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో హైరిస్క్ గర్భిణుల గుర్తింపు, నమోదు, సురక్షిత ప్రసవాలపై అవగాహన కల్పిస్తూ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటి ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, పర్యవేక్షక సిబ్బంది, ఎంపీహెచ్ఏ (మహిళా) సిబ్బందికి ఈ శిక్షణ అందించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సుధీర ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధీర మాట్లాడుతూ వైద్యాధికారుల నుంచి పర్యవేక్షక సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తల వరకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలో మాతృ మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గర్భిణీని గర్భధారణ జరిగిన 12 వారాల్లోపు 100 శాతం నమోదు చేయాలని, ప్రతి గర్భిణీకి ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు అందించడంతో పాటు కనీసం తొమ్మిది వైద్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. రక్తహీనత, గతంలో పలుమార్లు గర్భం దాల్చడం, గుండె సంబంధిత వ్యాధులు, అధిక రక్తపోటు, సికిల్ సెల్ రక్తహీనత తదితర సమస్యలు ఉన్న గర్భిణులను హైరిస్క్ గర్భిణులుగా గుర్తించి, వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రసవానికి ముందుగానే తగిన ప్రణాళిక రూపొందించి, అవసరమైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

అనంతరం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటి మాట్లాడుతూ జిల్లాలో ఒక్క మాతృ మరణం కూడా సంభవించకుండా వైద్యాధికారులు, పర్యవేక్షక సిబ్బంది, ఎంపీహెచ్ఏ (మహిళా) సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. హైరిస్క్ గర్భిణులను నిరంతరం పర్యవేక్షిస్తూ, సురక్షిత ప్రసవాలు జరిగేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మాతృ మరణాలు లేని జిల్లాగా కామారెడ్డిని తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో శిశు వైద్య నిపుణులు డాక్టర్ శిరీష, స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ సురేఖ, ఆర్మన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు డాక్టర్ సంతోషి, డాక్టర్ శర్వాణి పాల్గొని పలు వైద్యపరమైన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, పర్యవేక్షక సిబ్బంది, ఎంపీహెచ్ఏ (మహిళా) సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పేకాటపై మెరుపు దాడి



కామారెడ్డి జిల్లా నవంబర్ 05 (ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లా కేంద్రంలో బుధవారం రాత్రి కాకతీయ నగర్ లోని ఒక ఇంటిలో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో, దేవునిపల్లి ఎస్.ఐ రంజిత్ మరియు సిబ్బంది కలసి, రైడ్ చెసి, పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను, ఒక స్కూటీ, 1,40,000 రూపాయల నగదును, పేక ముక్కలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగింది.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

ప్రజా జ్యోతి,లింగంపేట్ అక్టోబర్ 5 లింగంపేట మండలంలోని ముస్తాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు, గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మాల కమ్మరి సిద్దయ్యకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ తన గెలుపు కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తుంచుకుంటామని తెలిపారు, పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలకు అర్హత ఆధారంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తెలిపారు, నిరుపేదలకు సొంతింటి కలను సహకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన లక్షణం అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతన పిఏ సి ఎస్ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై చిన్నారి విజయం

అత్యాధునిక 'కార్-టీ' చికిత్సతో కొత్త జీవితం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 05 (ప్రజా జ్యోతి) కీమో, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ విఫలమైనా ఆశలు నింపిన ఆధునిక వైద్య విధానం ప్రత్యేక ప్రతినిధి, నవంబర్ 5: రక్త క్యాన్సర్‌తో బాధపడుతున్న ఓ చిన్నారికి అత్యాధునిక కార్-టీ సెల్ థెరపీ ద్వారా చికిత్స అందించి వైద్యులు కొత్త ఆశలు నింపారు. గతంలో కీమోథెరపీ, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్, ఇమ్యూనోథెరపీ, టార్గెటెడ్ థెరపీ వంటి చికిత్సలు తీసుకున్నప్పటికీ వ్యాధి తగ్గకపోవడంతో, చివరి ప్రయత్నంగా చేపట్టిన కార్-టీ చికిత్స సత్ఫలితాలను ఇచ్చిందని వైద్యులు తెలిపారు.వివరాల్లోకి వెళితే చిన్నారి విద్యకు రక్త క్యాన్సర్ సోకగా, అనేక చికిత్సలు అందించారు. కీమోథెరపీతో పాటు బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్, ఇమ్యూనోథెరపీ, టార్గెటెడ్ థెరపీ వంటి ఆధునిక చికిత్సలు చేసినప్పటికీ వ్యాధి అదుపులోకి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. భారతదేశంలోనే అత్యాధునిక చికిత్సల్లో ఒకటైన కార్-టీ సెల్ థెరపీ ద్వారా చిన్నారికి చికిత్స అందించారు. ఈ విధానంలో రోగి శరీరంలోని తెల్ల రక్తకణాలను సేకరించి, ప్రయోగశాలలో వాటిని ప్రత్యేకంగా మార్పు చేసి క్యాన్సర్ కణాలను గుర్తించి నాశనం చేసేలా సిద్ధం చేస్తారు. అనంతరం వాటిని తిరిగి రోగి శరీరంలోకి ప్రవేశపెడతారు. విద్యకు గతంలో అక్యూట్ లింఫోబ్లాస్టిక్ లుకేమియా ఉన్నట్లు నిర్ధారణ కాగా, వివిధ చికిత్సలు విఫలమైన తర్వాత కార్-టీ చికిత్సను చేపట్టారు. వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించగా, ప్రస్తుతం చిన్నారి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడినట్లు వైద్యులు వెల్లడించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, కార్-టీ సెల్ థెరపీ రక్త క్యాన్సర్ చికిత్సలో ఒక ముఖ్యమైన ముందడుగు అని తెలిపారు. అయితే ప్రతి రోగికి ఒకే విధమైన చికిత్స సరిపోదని, వ్యాధి స్వభావం, రోగి ఆరోగ్య పరిస్థితిని బట్టి నిపుణులైన వైద్యుల సూచనల మేరకు చికిత్స తీసుకోవాలని సూచించారు.అలాగే, రక్త క్యాన్సర్ లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దని వైద్యులు హెచ్చరించారు. కారణం తెలియని జ్వరం, అధికంగా బరువు తగ్గడం, తీవ్రమైన అలసట, మెడ, చంకలు లేదా ఇతర ప్రాంతాల్లో శోషరస గ్రంథులు (లింఫ్ నోడ్స్) వాపు, రక్తహీనత వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. చిన్నారి విద్య విజయవంతంగా కోలుకునే దిశగా అడుగులు వేయడం ఆమె కుటుంబ సభ్యుల్లో కొత్త ఆశలను నింపిందని, ఆధునిక వైద్య రంగంలో కార్-టీ వంటి చికిత్సా విధానాలు రక్త క్యాన్సర్ బాధితులకు భరోసా కల్పిస్తున్నాయని వైద్యులు పేర్కొన్నారు.



జగదాంబ తండాలో నూతన భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే







ప్రజాజ్యోతి,లింగంపేట్ అక్టోబర్ 5 లింగంపేట మండలంనీ జగదాంబ తండాలో రూ.30 లక్షల ప్రభుత్వ నిధులతో నిర్మించిన గ్రామపంచాయతీ, మహిళా సంఘ భవనాలను ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రారంభించారు, ఈ రెండు భవనాలకు గ్రామపంచాయతీ భవనానికి నిర్మాణానికి 20 లక్షలు, మహిళా సంఘ భవనానికి 10 లక్షల రూపాయలు కేటాయించారు, గ్రామ అభివృద్ధికి సహకరించి నిర్మాణానికి స్థలం దానం చేసిన వ్యక్తిని ఎమ్మెల్యే అభినందించారు, మరియు సిసి రోడ్ల నిర్మాణానికి కృషి చేసిన గ్రామ సర్పంచును ప్రశంసించారు, ఇతర అభివృద్ధి పనులు గత రెండున్నర సంవత్సరాల పాలనలో జగదాంబతాండ అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు, గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి 2 లక్షల రూపాయల కేటాయించడంతోపాటు తాగునీటి సమస్య పరిష్కారానికి నాలుగు బోర్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు, ప్రారంభించిన రెండు భవనాలు రికార్డులు భద్రపరచుకో వడానికి ఇతర కార్యక్రమాలకు ఉపయోగపడతాయని తెలిపారు, మహిళా సంఘం భవనం నిర్మాణానికి నిధులు కేటాయించి తమకు సహకారం చేసిన ఎమ్మెల్యే ఎమ్మెల్యే కు జగదాంబ తండా మహిళలు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాయిరాం యాదవ్, గ్రామ సర్పంచ్ స్వరూప, పిఎసిఎస్ చైర్మన్, మరియు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 05 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రం నుండి కాంగ్రెస్ నాయకులు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామారెడ్డి కేంద్రంలో వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రమాదం జరిగి గాయపడిన ఇద్దరు వ్యక్తుల కు ఆర్థిక సహాయం సీఎంఆర్ఎఫ్ బిల్ మంజూరు చేయాలని ఎమ్మెల్యేలు కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాండ్ల నర్సింలు, కాంగ్రెస్ యూత్ నాయకులు కటిక సాయినాథ్, షేక్ హోలీ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



ప్రజా జ్యోతి,లింగంపేట్ అక్టోబర్ 5 లింగంపేట మండలంలోనీ పోతాయిపల్లి గ్రామానికి చెందిన సొసైటీ డైరెక్టర్, మాజీ సర్పంచ్ ఆకుల లక్ష్మీనారాయణ ఇటీవల గుండెపోటుతో మరణించారు, ఆయన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి ఓదార్చారు, ప్రభుత్వపరంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్ల సాయిరాం యాదవ్ పిఎసిఎస్ చైర్మన్లు బుర్ర నారా గౌడ్, మణిగిరి నాగరాజు, సక్రు నాయక్, పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పాలన ఆఫీసర్స్ యూనియన్ జిల్లా



అధ్యక్షుడిగా లింగాపూర్ రాజు ఏకగ్రీవ ఎన్నిక

ప్రధాన కార్యదర్శిగా గడ్డం శ్రీకాంత్..

నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక

కామారెడ్డి రూరల్, నవంబర్ 5 (ప్రజాజ్యోతి) తెలంగాణ గ్రామ పాలన ఆఫీసర్స్ యూనియన్ కామారెడ్డి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కామారెడ్డి పట్టణంలోని ఆర్అండ్బీ గెస్ట్హౌస్లో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడిగా లింగాపూర్ రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ బలోపేతం, గ్రామ పాలన అధికారుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన లక్ష్యంగా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శిగా గడ్డం శ్రీకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్గా బోరంచ నరేష్, జాయింట్ సెక్రటరీగా డి. రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా రవి, శ్రావణ్, విజయ్లను ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షులుగా అడ్డి రవి, ఆర్. బాబు, పి. శంకర్, కోశాధికారిగా కెంగేరాల సత్యంను ఎంపిక చేశారు. అలాగే ఉపాధ్యక్షులుగా సిద్ధం కిషన్, కిషన్ ప్రసాద్, దాసరి సాయిలు, ధారబోయిన పర్వయ్యలను, సలహాదారులుగా ప్రభాకర్, సాయికుమార్, శంకర్లను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా పి. రాజు, ఎం. హరి, మారుతి, రవి, కె. రాజశేఖర్, జె. రాజేందర్, ఏ. రవిలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు లింగాపూర్ రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన యూనియన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పాలన అధికారుల ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. యూనియన్ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

చారిత్రక రాత్రి చిత్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే



ప్రజా జ్యోతిలింగంపేట్ అక్టోబర్ 5 లింగంపేట మండలంలోని ఎల్లమ్మ తండా సమీపంలో ఖందకాల ప్రాంతంలో ఉన్న చారిత్రక రాతి చిత్రాలను ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పరిశీలించారు, వాటి చారిత్రక ప్రాధాన్యతను అధికారులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చారిత్రక వారసత్వ సంపదను భావితరాలకు అందించేలా పరిరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు చారిత్రక ఆనవాళ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత తమ అందరిపై ఉందన్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



ప్రజా జ్యోతి,లింగంపేట్ అక్టోబర్ 5 లింగంపేట మండలంలోని ముస్తాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు, గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మాల కమ్మరి సిద్దయ్యకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ తన గెలుపు కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తుంచుకుంటామని తెలిపారు, పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలకు అర్హత ఆధారంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తెలిపారు, నిరుపేదలకు సొంతింటి కలను సహకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన లక్షణం అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతన పిఏ సి ఎస్ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రాజారాం దుబ్బాలో సివిల్ సప్లై అధికారుల మెరుపు దాడులు



అక్రమంగా నిల్వ ఉంచిన 75 గ్యాస్ సిలిండర్లు సీజ్.. కేసు నమోదు

బాన్సువాడ, నవంబర్ 5 (ప్రజాజ్యోతి): బాన్సువాడ మండలం రాజారాం దుబ్బాలో సివిల్ సప్లై అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ ఉంచిన 75 గ్యాస్ సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి బాధ్యులపై కేసు నమోదు చేశారు.అధికారులు నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో 68 కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు, 7 డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా నిల్వ చేసిన మొత్తం 75 సిలిండర్లను స్వాధీనం చేసుకుని తదుపరి చర్యలు చేపట్టారు.గ్యాస్ సిలిండర్ల నిల్వ, సరఫరా విషయంలో ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు. వినియోగదారుల భద్రతకు విఘాతం కలిగించే విధంగా గ్యాస్ సిలిండర్లను అనధికారికంగా నిల్వ ఉంచడం, అక్రమ విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాజారాం దుబ్బాలో జరిగిన ఈ దాడి స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. జిల్లాలో అక్రమ గ్యాస్ సిలిండర్ల నిల్వలు, విక్రయాలపై అధికారులు నిఘా పెంచినట్లు తెలుస్తోంది.

ఇంకుడు గుంతలపై విద్యార్థుల ప్రదర్శన

ప్రజా జ్యోతి,లింగంపేట్ అక్టోబర్ 5 లింగంపేట మండలంలోని లింగంపల్లి కుర్దు లో గల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఇంకుడు గుంతల నిర్మాణం వల్ల కలిగే లాభాలను వివరిస్తూ ప్రదర్శన చేశారు,కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసర ప్రాంతాల్లో గుంతలు నిర్మించుకోవాలని సూచించారు, విద్యార్థులు చేసిన ప్రదర్శనను కలెక్టర్ విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వై వి గిరి, సర్పంచ్ ప్రత్యూష పాల్గొన్నారు

దాడికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు

నిందితులను రిమాండ్ కోర్టుకు తరలింపు.

ఎస్సై టీ. మురళి

కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 05 (ప్రజా జ్యోతి) స్కూల్ తండా గ్రామానికి చెందిన పిప్పావత్ రామచందర్ అనే వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన బట్టు పరంగన్ మరియు ఆమె కుమారులైన బట్టు అరవింద్, బట్టు ప్రవీణ్ లు కలిసి దాడికి పాల్పడిన సంఘటనలో రామారెడ్డి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది. వివరాల్లోకి వెళితే, పిప్పావత్ రమేష్ కుమారుడైన పిప్పావత్ రామచందర్, కులం ఎస్టీ, నివాసం: స్కూల్ తండా గ్రామం, తన ఇంటి వద్ద ఉన్న సీతాఫలాలను దొంగిలించారని మనసులో పెట్టుకొని, తేదీ 10.10.2026 నాడు మధ్యాహ్నం సుమారు 2:00 గంటల సమయంలో పిప్పావత్ రామచందర్పై ముగ్గురు వ్యక్తులు కట్టెతో దాడి చేసి కొట్టినట్లు ఫిర్యాదు అందింది.ఈ ఘటనపై రామారెడ్డి పోలీస్ స్టేషన్లో ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి, దర్యాప్తులో భాగంగా నిందితులను అదుపులోకి తీసుకొని, తదుపరి చర్యల నిమిత్తం కామారెడ్డి న్యాయస్థానంలో రిమాండ్కు హాజరుపరచడం జరిగింది.

వ్యక్తిగత జీవనోపాధుల రుణ దరఖాస్తుల ఆన్లైన్ విధానంపై శిక్షణ



ఐదు మండలాల వీఓఏలు, సీసీలకు అవగాహన కల్పించిన డీపీఎం రాజయ్య

కామారెడ్డి రూరల్, నవంబర్ 5 (ప్రజాజ్యోతి) మహిళా సంఘాల సభ్యులకు వ్యక్తిగత జీవనోపాధుల కల్పనలో భాగంగా అందించే రుణాలను పారదర్శకంగా, సులభతరంగా అందించేందుకు ఆన్లైన్ విధానంపై సంబంధిత సిబ్బందికి ప్రత్యేక అవగాహన కల్పించారు. కామారెడ్డి మండల సమాఖ్య కార్యాలయంలో ఐదు మండలాలకు చెందిన వీఓఏలు (వి వో ఏ), కమ్యూనిటీ కోఆర్డినేటర్లకు (సి సి) వ్యక్తిగత జీవనోపాధుల రుణ దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేసే విధానంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డీపీఎం రాజయ్య మాట్లాడుతూ వ్యక్తిగత జీవనోపాధుల రుణాల కోసం సభ్యుల నుంచి స్వీకరించే దరఖాస్తులను ఆన్లైన్లో ఏ విధంగా నమోదు చేయాలి, దరఖాస్తులో పొందుపరచాల్సిన వివరాలు, సంబంధిత సమాచారాన్ని ఏ విధంగా అప్లోడ్ చేయాలి అనే అంశాలను వివరంగా తెలియజేశారు. దరఖాస్తుల నమోదు సమయంలో ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అర్హులైన సభ్యులకు రుణ సదుపాయం అందేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఆన్లైన్ విధానంపై పూర్తి అవగాహన కలిగి ఉండటం ద్వారా దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం కావడంతో పాటు పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో మహిళా సంఘాల సభ్యులకు సరైన సమాచారం అందించి, వారి జీవనోపాధుల అభివృద్ధికి సిబ్బంది సహకరించాలని పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో బీబీపేట, మాచారెడ్డి, రాజంపేట, తాడ్వాయి, దోమకొండ, కామారెడ్డి మండలాలకు చెందిన ఏపీఎంలు రాజారెడ్డి, శ్రీనివాస్, సీఆర్పీలు మౌనిక, నిఖితతో పాటు గంగారెడ్డి, రాజారెడ్డి, సాయిలు, ప్రసాద్, వెంకట్ గౌడ్, దేవరాజ్ గౌడ్, కృష్ణాంజలి, రాజయ్య, అంజగౌడ్, దుర్గాదాస్ తదితరులు పాల్గొన్నారు.

చారిత్రక రాతి చిత్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే

ప్రజా జ్యోతిలింగంపేట్ అక్టోబర్ 5 లింగంపేట మండలంలోని ఎల్లమ్మ తండా సమీపంలో ఖందకాల ప్రాంతంలో ఉన్న చారిత్రక రాతి చిత్రాలను ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పరిశీలించారు, వాటి చారిత్రక ప్రాధాన్యతను అధికారులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చారిత్రక వారసత్వ సంపదను భావితరాలకు అందించేలా పరిరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు చారిత్రక ఆనవాళ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత తమ అందరిపై ఉందన్నారు.



వివిధ శాఖల పనితీరుపై జిల్లా కలెక్టర్ సమీక్ష

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 05 (ప్రజా జ్యోతి)
ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్
కామారెడ్డి జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల పరిధిలో చేపడుతున్న పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, పెండింగ్‌లో ఉన్న పనులను గుర్తించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాల అమలులో జాప్యం లేకుండా అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమీక్ష సమావేశంలో విద్యాశాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, గృహ నిర్మాణ శాఖ, భూసేకరణ విభాగం, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థకు సంబంధించిన అంశాలపై సమీక్షించారు. ముఖ్యంగా వికసిత్ భారత్ -- గ్రామీణ ఉపాధి, చేయూత పింఛన్లు, గృహ నిర్మాణాలు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, తాగునీటి సరఫరా, భూసేకరణ తదితర అంశాలపై అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ లక్ష్యాలను నిర్ణీత సమయంలో సాధించే విధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ



కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థల అదన కలెక్టర్ ఎన్ వై గిరి డిఇఓ మల్లికార్జున్ డి ఆర్ డి ఓ దామోదర్ రెడ్డి హౌసింగ్ విజయ్ పాల్ రెడ్డి తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

సదాసీదా సర్వసభ్య సమావేశం

అధికారులు సర్పంచులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 05 (ప్రజా జ్యోతి)
రామారెడ్డి మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో గురువారం మండల ఎంపీడీవో అధ్యక్షతన అధికారులు గ్రామం సర్పంచులతో సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు మాట్లాడుతూ గత మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆమోదించిన తీర్మానాలు మరియు తీసుకున్న నిర్ణయాల సమర్థన సంబంధించి సమస్యలను లేవనెత్తారు. గత సభలో తీర్మానాల అమలు పురోగతి గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై వివిధ శాఖల అధికారులు చేపట్టిన చర్యల సమీక్ష.

వ్యవసాయం మరియు అనుబంధ రంగాలు

మండలంలో విత్తనాలు, ఎరువుల లభ్యత, పంటల పరిస్థితి మరియు రైతులకు అందుతున్న పథకాల సమీక్ష ఎల్నీఒ ప్రభావం రైతులు వరి తగ్గించి ఆరుతడి పంటలు వేసుకోవాలని వ్యవసాయ అధికారిని ఏవో భాను శ్రీ తెలిపారు.
అదేవిధంగా

త్రాగునీరు మరియు పారిశుధ్యం ఆర్డబ్ల్యూఎస్ అధికారి పంచాయతీ రాజ్

గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా పరిస్థితి, పైప్‌లైన్ మరమ్మతులు మరియు పారిశుధ్య నిర్వహణ సమీక్ష గురించి వివరణ ఇవ్వడం జరిగింది. తదుపరి వీబి రాంజీ జాతీయ హామీ పథకం ద్వారా మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల పురోగతి, కూలీల వేతన చెల్లింపులు మరియు కొత్త పనుల ప్రతిపాదనలు. ఇంకుడు గింత గుంతలు, చెక్ ఫీట్ లు, రైతులకు సంబంధించిన పనుల నిమిత్తం యొక్క పథకం ద్వారా చేసుకోవచ్చని ఏపీ ఓ ధర్మారెడ్డి తెలపడం జరిగింది. అదేవిధంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ విద్య మరియు మధ్యాహ్న భోజన పథకం, పాఠశాలల్లో విద్యార్థుల నమోదు, మౌలిక వసతులు మరియు మధ్యాహ్న భోజన నాణ్యత పరిశీలన గురించి వివరించడం జరిగింది. వైద్య ఆరోగ్యశాఖ సంబంధితవైద్యం మరియు ఆరోగ్యం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా అందుతున్న వైద్య సేవలు, సీజనల్





వ్యాధుల నివారణ చర్యలు గురించి తెలపడం జరిగింది.
మండల విద్యుత్ అధికారి సుధాకర్ విద్యుత్ శాఖ ద్వారా వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరా, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, వేలాడుతున్న విద్యుత్ తీగల సరిచేత, నూతనమార మ్మత్తులు నూతన పోల్స్ సంబంధించి ప్రతిపాదనలు తీసుకోవడం జరిగిందని తక్షణమే వాటిని పునరుద్ధరణ పనులు చేపడుతామని సభాముఖంగా తెలిపారు. తదుపరి సామాజిక పింఛన్లు మరియు సంక్షేమ పథకాలు కొత్త పింఛన్ల పంపిణీ, అర్హులైన లబ్ధిదారుల ఎంపిక మరియు సంక్షేమ పథకాల అమలు, ప్రభుత్వం ఇటీవల నూతనంగా కొత్తగా పెన్షన్ విధానం భర్త చనిపోయిన పిదప తక్షణమే భార్యకు పెన్షన్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఫిషరీస్ డిపార్ట్మెంట్ వారు మాట్లాడుతూ చేపలు లబ్ధిదారులకు మేలు చేసే మేలైన రకాలను ఎంచుకోవాలని తద్వారా లాభాజల పొందుతారని తెలిపారు. అదేవిధంగా ఫిషరీస్ డిపార్ట్మెంట్ తరఫున సబ్సిడీపై చేప పిల్లలను అందించడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. ఉద్యానవన శాఖ అధికారి మాట్లాడుతూ.. ఎలినో ప్రభావం వలన రైతులు ఆర్తాడి పంటలపై మొగ్గ చూపాలని తెలుపుతూ పంటల సబ్సిడీపై రైతులకు ప్రభుత్వ రాయితీ ప్రకారం పూల మొక్కలకు అదేవిధంగా కూరగాయలకు తీగజాతి మొక్కలకు సబ్సిడీపై మొక్కలను అందజేయడం జరుగుతుందని ఒకవేళ రైతులకు అవసరమైతే నేరుగా కార్యాలయంలో కలిసి మిగతా విషయాలపై పూర్తి వివరాలు తెలుసుకోవాలని సూచించడం జరిగింది.పశు వైద్యాధికారి మాట్లాడుతూ మండల కేంద్రంలో పశువులకు నటల మందు పంపిణీ చేయడం జరుగుతుందని అదేవిధంగా రైతులకు గడ్డి విత్తనాలను అందజేయడం జరుగుతుంది ఈ యొక్క గది విత్తనాలు పూర్తిగా రైతులు సద్వినియోగం చేసుకొని పశువులను కాపాడుకోవాలని వచ్చే వేసవికాలంలో పశువులకు మంచి మేతను ఇచ్చే గడ్డి జాతిని పెంచాలని ద్వారా పశుసంపద పెంపొందుతుందని తెలిపారు.ఐసిడిఎస్ సూపర్వైజర్లు జ్యోతి మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న అంగన్వాడి సెంటర్ ల లబ్ధిదారులకు చిన్నారులకు, గర్భిణీ స్త్రీలకు, సమతుల్య పౌష్టికాహారం ప్రభుత్వ ఆదేశాల మేరకు మెనూ ప్రకారం అందించడం జరుగుతుందని తెలపడం జరిగింది. సభా ముఖంగా ప్రవేశపెట్టిన ఎజెండా అంశాల వారిగా అధ్యక్షుల వారి అనుమతితో ఇతర అంశాలు సభ్యులు, సర్పంచులు లేవనెత్తే స్థానిక సమస్యల పరిష్కారం. కొరకు మినిట్ రికార్డ్ నమోదు చేయడం జరిగిందని తదుపరి సమావేశం వరకు ఈ సభలో తెలిపిన సమస్యలకు పరిష్కార మార్గాలు అదే విధంగా పరిష్కారంచే సమస్యలను పూర్తి చేస్తామని అధికారులు విన్నవించడం జరిగింది. ఈ సమావేశంలో కిందిస్థాయి అధికారులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మండల ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా, ఎంఈఓ శ్రీనివాస్ , హౌసింగ్ ఏఈ శ్రీజ, ఏపీవో ధర్మారెడ్డి, ఏవో భాను శ్రీ,, అంగన్వాడి సూపర్వైజర్ జ్యోతి, ఉమాదేవి, సీసీ భూమా గౌడ్, ఏఈఓలు భవి త, శిల్ప, రాణి, రాకేష్, వెటర్నరీడాక్టర్ రామచంద్ర ర్, గ్రామ సర్పంచులు రామారెడ్డి సర్పంచ్ బండి ప్రవీణ్, రెడ్డి పేట సర్పంచ్ నాగులపల్లి రాజేందర్, అన్నారం సర్పంచ్ లతా శ్రీనివాస్, ఈ సన్న పల్లి సర్పంచ్ డోకి లచ్చయ్య, కన్నాపూర్ సర్పంచ్ గొల్ల మహేష్, ఉప్పల్ వాయి సర్పంచ్ శివారాణి, పోసానిపేట్ సర్పంచ్ సుద్దాల లింగం, మోషన్ పూర్ సర్పంచ్ జార లక్ష్మి రాజయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విప్లవ విద్యార్థి ఉద్యమాల ఊపిరి కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్



పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలో భారీ విద్యార్థి ప్రదర్శన విప్లవ విద్యార్థి ఉద్యమాల ఊపిరి కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ అని పి డి ఎస్ యూ నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ గౌతమ్ కుమార్, జన్నారపు రాజేశ్వర్ అన్నారు. జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ 50 ఏళ్ల అమరత్వ స్ఫూర్తి ర్యాలీ బోధన్ పట్టణంలో శక్కర్ నగర్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు పి డి ఎస్ యూ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్. గౌతం కుమార్, జన్నారపు రాజేశ్వర్ లు మాట్లాడుతూ ఫ్రెంచ్ విద్యార్థుల తిరుగుబాటు , నక్సల్బరీ శ్రీకాకుళ ఉద్యమ పోరాటాల వెల్లువలో ఉస్మానియా యూనివర్సిటీలో ఉద్భవించిన పి డి ఎస్ యూ విద్యార్థి సంఘం, ఉస్మానియా యూనివర్సిటీ కేంద్ర ఉన్న విద్యార్థి ఉద్యమాన్ని కామ్రేడ్ జార్జ్ రెడ్డి వారసత్వాన్ని జంపాలా చంద్రశేఖర్ ప్రసాద్ భుజాన వేసుకొని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా సంఘ నిర్మాణాన్ని చేశారని, విద్యారంగ సమస్యలు హక్కుల కోసం పోరాటం చేశారని ,సమానతలు లేని సమాజం కోసం ,శాస్త్రీయ సాధన కోసం ఉద్యమించాడని , పాలకులు ఎమర్జెన్సీ కాలంలో జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ ను హతమార్చారని , ఆయన మరణించి 50 ఏండ్ల గడిచిన ఆయన ఆశయాలు ఇంకా సజీవంగా ఉన్నాయని అన్నారు. నేడు దేశంలో విద్యార్థులు అనేక సమస్యలతో కొట్టు మిట్టడుతున్నారని , ఢిల్లీ బీహార్ లాంటి ప్రాంతాల్లో విద్యార్థుల జెన్ జీ ఉద్యమాలు ఉవ్వెత్తున నడుస్తున్నాయని, ప్రశ్నించే గొంతులపై ఆనాడు నేడు పాలకులు నిర్బంధం నిరంతరం కొనసాగిస్తున్నారని , నిర్బంధాలను ఎదుర్కొంటూ 50 ఏండ్ల విద్యార్థి ఉద్యమంలో విద్యా రంగంలో అనేక మార్పులు జరిగాయని , కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని ఆయన స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ కార్తీక్, సహాయ కార్యదర్శి ప్రిన్స్,కోశాధికారి సాయినాథ్,జిల్లా కమిటీ సభ్యులు పవన్,భవాని, ఆకాష్, హరి కృష్ణ మరియు పి డి ఎస్ యూ నాయకులు హనుమంత్ రెడ్డి, శ్రీకర్, సచిన్,వరప్రసాద్,పుష్పలత, భాను ,తదితరులు పాల్గొన్నారు.

బోధన్ బస్తీ దవాఖానలో ఆశా కార్యకర్తలకు సమగ్ర శిక్షణలి



బోధన్ బస్తీ దవాఖానలో ఈరోజు సాలూరా, పెగడపల్లి మరియు బోధన్ అర్బన్ ప్రాంతాలకు చెందిన ఆశా కార్యకర్తలకు సమావేశం నిర్వహించడం జరిగింది. జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ టీమ్ (PODTT) డా. అంజనా గారు ఈ సమావేశాన్ని నిర్వహించి, ఆశా కార్యకర్తలకు ఆశా సపోర్టివ్ సూపర్విజన్‌తో పాటు సమగ్ర శిక్షణ అందించారు. ఈ శిక్షణలో మాతా శిశు ఆరోగ్యం (వీజఎ), వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం (Immunization), లింఫాటిక్ ఫైలేరియాసిస్ నిర్మూలన కార్యక్రమం (LCDC), అసంక్రమిత వ్యాధుల నివారణ మరియు నియంత్రణ కార్యక్రమం (NCD), కాలానుగుణ వ్యాధులపై అవగాహన, నివారణ చర్యలు మరియు ఇతర ప్రజారోగ్య కార్యక్రమాల గురించి వివరించారు. ప్రతి గర్భిణీని ముందుగానే గుర్తించి, గర్భధారణ ప్రారంభ దశలోనే ూచీజ నమోదు చేయాలని, వారికి అవసరమైన ఆరోగ్య సేవలు అందించాలని సూచించారు. తల్లి, బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడుతూ సుఖ ప్రసవం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే, కాలానుగుణ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వ్యాధుల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, చీజణల గుర్తింపు మరియు సంబంధిత ఆరోగ్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిక్షణ బృందం (ూూణు), బోధన్ ణ్ణవీడనూ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన పశు వైద్యశాల భవనానికి భూమి పూజ



ప్రజా జ్యోతి బిబిపేట్ నవంబర్ 5 బీబీపేట్ మండల కేంద్రంలో పశు వైద్యశాల శాశ్వత భవన నిర్మాణానికి గురువారం రోజున భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పల సాధ్విక సాయినాథ్, ఉప సర్పంచ్ చందుపట్ల ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొని భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. పశు వైద్యశాలకు శాశ్వత భవనం అందుబాటులోకి వస్తే మండలంలోని పశుపోషకులకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. పశువులకు అవసరమైన చికిత్సలు వైద్య సేవలు ఒకే చోట అందించేందుకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సర్పంచ్ సాత్విక సాయినాథ్, సర్పంచ్ చందుపట్ల ప్రశాంత్ కుమార్, పంచాయతీ సెక్రటరీ రమేష్, కారోబార్ సిద్ధరాములు,పంచాయతీరాజ్ డిఇ స్వామి దాస్, ఏ ఈ సంజయ్, మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ చైర్మన్ సుతారి రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాత రాజు , తదితరులు పాల్గొన్నారు.

జడ్పీహెచ్ఎస్‌లో విజయవంతంగా ముగిసిన పేరెంట్--టీచర్ సమావేశం



విద్యార్థుల విద్యాభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయం ఎంతో అవసరం

బాల్కొండ,(ప్రజా జ్యోతి) నవంబర్ 5: బాల్కొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించినపేరెంట్--టీచర్ సమావేశంవిజయవంతంగా ముగిసింది. విద్యార్థుల విద్యాభివృద్ధి,ఉత్తమ విద్యా ప్రమాణాల సాధనతో పాటు పాఠశాల అభ్యున్నతిలో తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు రాజేశ్వర్ తెలిపారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా ప్రగతి,చదువులో వారి సామర్థ్యం,క్రమశిక్షణ, హాజరు శాతం,పాఠ్యాంశాల వారీగా సాధించిన ప్రతిభ తదితర అంశాలను తల్లిదండ్రులకు వివరించరు.అనంతరం విద్యార్థుల హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను తల్లిదండ్రులకు అందజేశారు.తల్లిదండ్రుల సూచనలు స్వీకరణ పిల్లల భవిష్యత్తును మరింత మెరుగ్గా తీర్చిదిద్దడంతో పాటు పాఠశాలలో మౌలిక వసతుల అభివృద్ధి, విద్యా ప్రమాణాల పెంపుదలకు సంబంధించి తల్లిదండ్రుల నుంచి విలువైన సూచనలు, సలహాలను స్వీకరించారు.

పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యంమని

రాబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించామని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.విద్యార్థుల సామర్థ్యాలను బట్టి ప్రత్యేక శిక్షణ తరగతులు,నిరంతర పర్యవేక్షణ,పునశ్చరణ తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసినప్పుడే ఆశించిన విద్యా ఫలితాలు సాధ్యమవుతాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ఎం.ప్రశాంత్ కుమార్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ సెమినార్‌లో రాష్ట్రస్థాయికి ఎంపికైన ముప్కాల్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

ముప్కాల్, ప్రజాజ్యోతి నవంబర్ 5 ముప్కాల్ మండల కేంద్రమైన ముప్కాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి సైన్స్ సెమినార్‌లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగారం ఒక ప్రకటనలో తెలిపారు.పశువుల్లో సాధారణంగా కనిపించే గోమార్లు, పేనులు వంటి బాహ్య పరాన్నజీవుల నివారణకు రసాయన మందులు వినియోగించడం వల్ల పశువుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడటంతో పాటు పాల ఉత్పత్తి తగ్గే అవకాశం ఉందని గుర్తించిన విద్యార్థులు ఈ సమస్యకు సహజసిద్ధమైన పరిష్కారాన్ని కనుగొనే ప్రయత్నం చేశారు.ముప్కాల్ పాఠశాలకు చెందిన బాల శాస్త్రవేత్తలు బి. మనస్వీరాజ్, ఎ. లాస్య తమ గైడ్ టీచర్ శుద్ధపల్లి మల్లేష్ పర్యవేక్షణలో రెండు నెలల పాటు పరిశోధనలు నిర్వహించి సహజసిద్ధమైన ఔషధ మిశ్రమాన్ని తయారు చేశారు.స్థానికంగా సులభంగా లభించే వేపాకు, పులికంప ఆకు, సీతాఫలం ఆకు, కర్పూరం, పసుపు, లవంగాలు, ఆవాల నూనెతో ఈ మిశ్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఈ మిశ్రమాన్ని ఒక లీటరు నీటిలో కలిపి పశువులపై స్ప్రే చేయడం ద్వారా బాహ్య పరాన్నజీవుల నివారణకు ఉపయోగపడుతుందని విద్యార్థులు తమ ప్రాజెక్టులో వివరించారు.జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు గంగారంతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించింది. విద్యార్థుల ప్రతిభ పాఠశాలకు గర్వకారణమని వారు పేర్కొన్నారు.



రష్యాలో చిక్కుకున్న పెద్ద వాల్గోట్ అశోక్ కుటుంబానికి ఎమ్మెల్యే భూపతి రెడ్డి భరోసా

బాధిత కుటుంబానికి రూ.20వేల ఆర్థిక సాయం అందజేత

యుద్ధభూమిలో చిక్కుకున్న వారిని స్వదేశానికి రప్పించేందుకు ప్రత్యేక చర్యలు

రష్యాలోని భారత రాయబార కార్యాలయానికి ఇప్పటికే లేఖ

బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ

సిరికొండ, ప్రజా జ్యోతి సిరికొండ మండల కేంద్రంలోని పెద్దవాల్గోట్ గ్రామంలో రష్యా ఆర్మీలో చిక్కుకుని ప్రస్తుతం రష్యా ఆక్రమిత ఉక్రెయిన్ ప్రాంతంలోని యుద్ధభూమిలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్న పెద్ద వాల్గోట్ గ్రామానికి చెందిన శిరసు అశోక్‌ను స్వదేశానికి రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటోందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి తెలిపారు.ఈ నేపథ్యంలో గురువారం సిరికొండ మండలం పెద్ద వాల్గోట్ గ్రామానికి చెందిన శిరసు అశోక్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే భూపతి రెడ్డి పరామర్శించి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, అశోక్‌ను సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం తరఫున అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ. 20వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇటీవల రష్యా ఆర్మీలో చేరి యుద్ధ పరిస్థితుల్లో చిక్కుకున్న వారిలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గానికి చెందిన ముగ్గురు బాన్సువాడ కు చెందిన మరొకరు ఉన్నారని తెలిపారు.వారిలో సిరికొండ మండలం పెద్ద వాల్గోట్ గ్రామానికి చెందిన శిరసు అశోక్‌తో పాటు జక్రాన్‌పల్లి మండలం మునిపల్లి పరిధిలోని నల్లగుట్ట తండాకు చెందిన భుక్యా రవీందర్, ధర్పల్లి మండలం దమ్మన్నపేట పరిధిలోని చెరువు తండాకు చెందిన మెగావత్ ప్రకాష్ ఉన్నారని పేర్కొన్నారు. వీరితో పాటు బాన్సువాడ మండలం తడ్కోల్‌కు చెందిన మహమ్మద్ అష్ఫల్ ఖాన్ కూడా ప్రస్తుతం యుద్ధ ప్రాంతంలో చిక్కుకున్నారని వివరించారు.వీరందరినీ క్షేమంగా స్వదేశానికి తీసుకువచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు. రాష్ట్రంలోని ఎన్నారై విభాగం ద్వారా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, ఇప్పటికే రష్యాలోని మాస్కోలో ఉన్న భారత రాయబార కార్యాలయానికి ఈ విషయంపై లేఖ రాసినట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ బాధితులను సురక్షితంగా స్వదేశానికి రప్పించేందుకు అవసరమైన అన్ని ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. యుద్ధ ప్రాంతంలో తమ కుటుంబ సభ్యులు చిక్కుకుపోవడంతో ఆందోళన చెందుతున్న



కుటుంబాల బాధను అర్థం చేసుకుంటున్నామని, వారు అధైర్యపడవద్దని ఎమ్మెల్యే సూచించారు. బాధిత యువకులు క్షేమంగా తిరిగి వచ్చే వరకు వారి కుటుంబాలకు అండగా ఉంటామని, ప్రభుత్వం తరఫున నిరంతరం సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. బాధిత యువకుల స్వదేశీ రాక కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలించాలని, వారంతా క్షేమంగా తమ కుటుంబాల చెంతకు చేరాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

సిరికొండ ఆదర్శ పాఠశాలలో ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం..

సిరికొండ, ప్రజా జ్యోతి సిరికొండ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) మండల స్థాయి క్రీడా పోటీలను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పోటీలకు శ్రీకారం చుట్టారు.అనంతరం మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన మార్చ్‌ఫాస్ట్‌ను ఎమ్మెల్యే తిలకించారు. విద్యార్థులు క్రమశిక్షణతో, ఉత్సాహంగా నిర్వహించిన మార్చ్‌ఫాస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని చాటుతూ క్రీడా మైదానంలో సందడి చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితాల్లో చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ, సమయపాలన, నాయకత్వ లక్షణాలు అలవడతాయని పేర్కొన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ ముందుకు సాగడం ప్రతి క్రీడాకారుడు అలవర్చుకోవాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభ కలిగిన విద్యార్థులు ఉన్నారని,





వారికి సరైన ప్రోత్సాహం, అవకాశాలు కల్పిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే సత్తా ఉందని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ఆసక్తి పెంచుకొని తమ పాఠశాలకు, మండలానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడా పోటీల్లో పాల్గొనే ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో పోటీపడి తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు.మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడానికి అవకాశం కలుగుతుందని, ఇలాంటి పోటీలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు బాకారం రవి, జిల్లా యువజన నాయకులు మాజీ నరేష్, డీసీసీ ప్రధాన కార్యదర్శి గొల్ల ఎర్రన్న, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, అధికారులు, ఎంపీడీవో రఫీ అహ్మద్, తహసీల్దార్ రవీందర్ రావు, మండల విద్యాశాఖ అధికారి రాములు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ గడ్డం రాజేష్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను నాయకులు, అధికారులు అభినందిస్తూ, పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకే చెకుముకి సైన్స్ సంబురాలు



. . . కలెక్టర్ చే గోడప్రతుల ఆవిష్కరణ

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 5 (ప్రజాజ్యోతి) : ఆలోచనలు, పరిశీలన శక్తి, సృజనాత్మకతను పెంపొందించి, విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి కలిగించేందుకు 'చెకుముకి సైన్స్ సంబురాలు' ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.సమాజంలో శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించేందుకు, దాదాపు 40 ఏళ్లుగా జనవిజ్ఞాన వేదిక వివిధ రూపాల్లో చేస్తున్న కృషిని కలెక్టర్ అభినందించారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం 8,9,10 తరగతుల విద్యార్థులకు నిర్వహించే ఈ 'సైన్స్ టాలెంట్ టెస్ట్' లు ఈ నెల 12న పాఠశాల స్థాయి, 21న మండల స్థాయి, 28న జిల్లా స్థాయి పరీక్షలు.. అలాగే జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి డిసెంబర్ 11,12,13 తేదీలలో రాష్ట్రస్థాయి పోటీలు హైదరాబాద్ లో నిర్వహించడం జరుగుతుందని జేవీవీ జిల్లా అధ్యక్షులు సక్కి ఉదయ్ కుమార్ తెలిపారు. అలాగే జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి బంటు అజయ్ కుమార్ మాట్లాడుతూ.. పాఠశాల స్థాయి నుండే విద్యార్థులకు సైన్స్ పై ఆసక్తి పెంచడానికి ఈ 'టాలెంట్ టెస్ట్' చాలా ఉపయోగపడుతుందని పేర్కొనగా.. ఈ అవకాశాన్ని అన్ని పాఠశాలలూ సద్వినియోగం చేసుకోవాలని చెకుముకి జిల్లా బాధ్యులు మల్లని శివ తెలిపారు. ఈ కార్యక్రమంలో జేవీవీ జిల్లా కమిటీ ముఖ్య సభ్యులు ఖెల్గే పండరి,సిహెచ్ గంగాధర్, బాస రాజేశ్వర్, పులి జైపాల్, రామ్మోహన్ రావు, రవీంద్రనాథ్ సూరి, శ్రీహరి ఆచార్య, షకీల్ అహ్మద్, ఎం ఏ బారి, బొడ్డు లక్ష్మణ్, తిమ్మాపురం దిలీప్, కే గంగాధర్, వి గంగారాం, ఆర్ గిరి, వంశీరాజ్, గైక్వాడ్ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయ సాధనకు పోరాటాలు కొనసాగించాలి



బి. మల్లేష్ బోధన్: అమరవీరుల ఆశయాల సాధన కోసం పోరాటాలను కొనసాగించడమే వారికి అందించే నిజమైన నివాళి అని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్ అన్నారు. సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నవంబర్ 1 నుంచి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్న అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గురువారం బోధన్ పట్టణంలోని పాన్ గల్లీలో సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.
అనంతరం బి. మల్లేష్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం, దోపిడీ, పీడనల నుంచి విముక్తి, భూమి, భుక్తి, విముక్తి కోసం కమ్యూనిస్టు ఉద్యమంలో ఎందరో పోరాటాలు చేసి ప్రాణత్యాగాలు చేశారని పేర్కొన్నారు. కార్మికులు, కర్షకులు, పేదలు, బడుగు బలహీన వర్గాలు, విద్యార్థులు, యువజనులు, మహిళల హక్కుల కోసం ఉద్యమకారులు చేసిన త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు. కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న), డీవీకే అన్న, కర్నాటి యాదగిరన్న, రాయల చంద్రశేఖర్, నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎల్లన్న, కిరణ్ కుమార్, శావులం సాయన్న, అంజక్క, వినోద, పడాల రాములు తదితరులు ఉద్యమ పోరాటాల్లో అమరులయ్యారని గుర్తుచేశారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోధన్ మండల కార్యదర్శి పడాల శంకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జి. సీతారాం, ప్రగతిశీల మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు బి. నాగమణి, టీయూసీఐ పట్టణ నాయకులు ఎం.డి. ఇర్షాద్, బొంతల సాయిలు, సుల్తాన్ సాయిలు, శ్రీను, సత్యనారాయణ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

22ఏ నిషేధిత జాబితా నుంచి భూములను తొలగించకుంటే అసెంబ్లీని ముట్టడిస్తాం



సిపిఐ (యంల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి. రామకృష్ణ హెచ్చరిక

సిరికొండ, ప్రజా జ్యోతి అఖిలభారత ఐక్య రైతు సంఘం సిరికొండ, ధర్పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో 22ఏ నిషేధిత జాబితా నుంచి భూములను తొలగించాలని డిమాండ్ చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు.తెలంగాణలోని సిరికొండలో భారీ రాస్తారోకో నిర్వహించి, తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు.ఈ సందర్భంగా సిపిఐ (యంల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి రామకృష్ణ మాట్లాడుతు:అనేక సంవత్సరాలుగా పేద ప్రజలు తమ కబ్జాలో ఉన్న భూములను సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. అలాంటి భూముల విషయంలో అటవీ శాఖ అధికారులు నోటీసులు జారీ చేస్తూ పేద రైతులను వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అటవీ శాఖ అధికారుల వేధింపులను నిలిపివేయాలని, 22ఏ నిషేధిత జాబితా నుంచి భూములను తొలగించి పేద రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇంక ఇలానే కొనసాగిస్తే అసెంబ్లీని ముట్టడిస్తం అన్నారు. స్థానిక శాసనసభ్యులు డాక్టర్ భూపతి రెడ్డి సిరికొండ, గడ్కోల్ హుస్సేన్ నగర్ రావుట్లకు చెందిన రామచంద్ర పల్లి నడిమి తండా జంగిల్ ఓడి తండా మెట్టు తండా, పందిమడుగు తాటిపల్లి చినిగాల లాంటి కనేక గ్రామాల్లో పోడు రైతుల సమస్యను మానవత్వంతో ఆలోచించి పరిష్కారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన పట్టాలని సైతం ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని వాటిని పరిష్కరించాల్సిన బాధ్యత ఆవిరిపై ఉందన్నారు. చేస్తాం చేస్తామంటూ మూడు సంవత్సరాలు గడిచిందని ఇంకా రెండేళ్ల లోపుడైనా సమస్యలు పరిష్కరిస్తే ప్రజలు హర్షిస్తారని లేకపోతే వీరికి రాబోయే రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా .రమేష్ సిపిఐ (యంల్) మాస్ లైన్ జిల్లా నాయకులు, బి . కిషన్ ఏఐయుకేఎస్ ఆర్మూర్ డివిజన్ అధ్యక్షులు, రిక్క . దామోదర్ -- ఆర్మూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి లు మాట్లాడగా జిల్లా కోశాధికారి ఎం . లింబాద్రి -- డివిజన్ నాయకులు,బి. సర్పంచ్ఎం . పండరి, మండల నాయకులు గ్యామ గంగారాంపి. ఎల్లయ్యసి.హెచ్. రాంచందర్‌జె. బాల్ రెడ్డిఎం. సాయిరెడ్డిజంగల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

అండర్-16 సబ్ జూనియర్ బాలుర జిల్లా కబడ్డీ జట్టు ఎంపికలు



జిల్లా నలుమూలల నుంచి 200 మంది

క్రీడాకారుల హాజరు 25 మందితో ప్రాబబుల్స్ జట్టు ఎంపిక

ముప్కాల్, ప్రజాజ్యోతి నవంబర్ 5 ముప్కాల్ మండల కేంద్రంలోని భూదేవ్ ఇండోర్ స్టేడియంలో నిజామాబాదు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం అండర్-16 సబ్ జూనియర్ బాలుర జిల్లా కబడ్డీ జట్టు ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపిక పోటీలకు జిల్లా నలుమూలల నుంచి సుమారు 200 మంది క్రీడాకారులు ఉత్సాహంగా హాజరై తమ ప్రతిభను ప్రదర్శించారు.క్రీడాకారుల ఆటతీరును పరిశీలించిన ఎంపిక కమిటీ 25 మందితో కూడిన ప్రాబబుల్స్ జట్టును ఎంపిక చేసింది. రాజకుమార్ పీడీ, పడకల్ అశోక్, వినోద్ పీఈటీ, గంగాధర్ పీడీ, సాయిలు పీఈటీలతో కూడిన సెలక్షన్ కమిటీ పర్యవేక్షణలో ఎంపికలు నిర్వహించారు.ఎంపికైన క్రీడాకారులకు ఈ నెల 6వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించనున్నారు. శిక్షణ అనంతరం క్రీడాకారుల ప్రతిభ ఆధారంగా తుది జట్టును ఖరారు చేయనున్నారు.తుది జట్టుకు ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 12 నుంచి 14వ తేదీ వరకు వికారాబాద్ జిల్లాలో నిర్వహించనున్న 36వ అంతర్ జిల్లాల సబ్ జూనియర్ బాలుర కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీల్లో నిజామాబాద్ జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె. గంగాధర్ రెడ్డి, సామ నరేందర్ రెడ్డి, నర్సారెడ్డి, సంజీవ్ సార్, మసూర్, లక్ష్మి, యాదగిరి, అన్వేష్, శ్రీకాంత్, హరీష్, శృతి, రూప, లత, వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

బోధన్ పట్టణంలో ఐఎంఏ ఆధ్వర్యంలో ఆర్ఎంపీ ఫస్ట్ ఎయిడ్ సెంటర్లలో ఆకస్మిక తనిఖీలు



బోధన్ పట్టణంలో గురువారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఆధ్వర్యంలో పలు ఆర్ఎంపీ ఫస్ట్ ఎయిడ్ సెంటర్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలపై అధికారులు ఆరా తీశారు. ఫస్ట్ ఎయిడ్ సెంటర్లలో అందుబాటులో ఉన్న మందులు, వైద్య పరికరాలు, రోగులకు అందిస్తున్న చికిత్సలకు సంబంధించిన వివరాలను పరిశీలించారు. తనిఖీల సమయంలో కొన్ని కేంద్రాల్లో గుర్తించిన అంశాలను అధికారులు వీడియో రూపంలో చిత్రీకరించారు. ఆయా కేంద్రాల్లో నిర్వహణ తీరు, అందిస్తున్న వైద్య సేవలపై వివరాలు సేకరించారు. ఈ ఆకస్మిక తనిఖీలతో బోధన్ పట్టణంలోని ఆర్ఎంపీ, ఫస్ట్ ఎయిడ్ సెంటర్లలో తనిఖీల ప్రక్రియ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈయొక్క ఆకస్మిక తనికులతో బోధన పట్టణంలోనీ ఆర్ఎంపీ ఫస్టెయిడ్ నిర్వహికులలో చర్చ మొదలైంది.

నిబంధనలు పాటించని ఆసుపత్రులపై చర్యలు

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 5 (ప్రజా జ్యోతి): ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించే ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం కలెక్టర్ అధ్యక్షతన క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్టు అమలుపై సమావేశం జరిగింది. జిల్లాలో ప్రైవేట్ ఆస్పత్రుల రిజిస్ట్రేషన్లు, రెన్యూవల్స్ గురించి కలెక్టర్ సమీక్షించారు. ప్రతి ఆసుపత్రి తప్పనిసరిగా జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కింద రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వహణ తీరు పట్ల ప్రత్యేక పర్యవేక్షణ జరుపుతూ, నిబంధనలు పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. అన్ని నిబంధనలు పాటించే ఆసుపత్రులకే అనుమతులు, రెన్యూవల్స్ చేయాలని సూచించారు. క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ నిబంధనలు పాటించని ఆసుపత్రులకు అనుమతులు మంజూరు చేయకూడదని, నిబంధలకు అనుగుణంగా సదుపాయాలు కలిగి ఉన్న వారికి నిర్దేశిత గడువులోపు అనుమతులు మంజూరు చేయాలని, ఈ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరగాలని, ఎవరైనా అవకతవకలకు ఆస్కారం కల్పించినట్లు ఫిర్యాదులు వస్తే ఎంతమాత్రం ఉపేక్షించబోమని, బాధ్యులైన అధికారులు, సిబ్బందిని ఉద్యోగాల నుండి తొలగించేందుకు కూడా వెనుకాడబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏవైనా ఆసుపత్రులు రిజిస్ట్రేషన్ లేకుండా కొనసాగుతున్నట్లు అయితే వెంటనే నిర్వాహకులకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా, ప్రభుత్వం రూపొందించిన కొత్త నిబంధనలపై ఆసుపత్రుల నిర్వాహకులు అవగాహన పెంపొందించుకుని, వాటిని తుచ తప్పకుండా పాటించేలా చూడాలన్నారు. పార్కింగ్ ఏరియా, అగ్ని ప్రమాద నివారణ జాగ్రత్తలు వంటివి విధిగా పాటించాలని, అన్ని ఆసుపత్రుల్లో వైద్య రుసుముల వివరాలతో కూడిన బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఆర్.ఎం.పి.వైద్యుల పట్ల నిఘా పెంచి అర్హత లేకుండా ఆసుపత్రులు నిర్వహిస్తున్న వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కాగా, రోడ్డు ప్రమాద బాధితులకు పీ.ఎం రాహత్ పథకం కింద తక్షణ వైద్య సేవలు అందించేందుకు ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులు చొరవ చూపాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యులు అంకిత భావంతో విధులు నిర్వర్తిస్తూ, వైద్య వ్యవస్థ ప్రతిష్టను పెంపొందించేలా



కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ గవర్నింగ్ కౌన్సిల్ చైర్ పర్సన్ డాక్టర్ కవితా రెడ్డి, అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, నిజామాబాద్, బోధన్ ఐ.ఎం.ఏ శాఖల అధ్యక్షులు డాక్టర్ విశాల్, డాక్టర్ ముకరంజా, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 5 (ప్రజాజ్యోతి): నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో కొనసాగుతున్న పనుల్లో నాణ్యత ఎంతో ముఖ్యమని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ స్పష్టం చేశారు. నగరంలోని 22, 25, 35వ డివిజన్లలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన కార్పొరేషన్ కౌన్సిల్ లో ప్రతి డివిజన్ కు 20 లక్షల నిధులు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ నేపథ్యంలో అన్ని డివిజన్లో అభివృద్ధి పనులకు భూమి పూజ చేయడం జరుగుతుందన్నారు. అలాగే డివిజన్ కు కోటి రూపాయల పనులు కూడా కొన్ని డివిజన్ లో ప్రారంభమయ్యాయని, మరికొన్ని ప్రారంభం కాబోతున్నాయని తెలిపారు. అమృత్ 2 పథకం కింద నగరంలో యూజీడీ పనులు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. అయితే పనుల్లో వేగం పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఇటీవల అధికారులతో సమీక్ష నిర్వహించి సూచించడం జరిగిందన్నారు. ఎల్ నినో ప్రభావంతో రాబోయే రోజుల్లో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని, పొదుపుగా వాడుకోవాల న్నారు. అలాగే ఇందూరులోనే ఘన చరిత్ర గల అతి పురాతనమైన ఖిల్లా రామాలయ అభివృద్ధిలో భాగంగా రోప్ వే కూడా రాబోతుందన్నారు. ఇటీవల ఇందుకు సంబంధించిన అధికారులు, కంపెనీ ప్రతినిధులు సందర్శించా రని గుర్తు చేశారు. కార్యక్రమంలో మేయర్ కూరగాయల ఉమారాణి, 22వ డివిజన్ కార్పొరేటర్ వైష్ణవి సుధా, 25వ డివిజన్ కార్పొరేటర్ చింతకాయల రాజేందర్, 35వ డివిజన కార్పొరేటర్ ఎర్రం సుధీర్, బీజేపీ నాయకులు పవన్ ముందడ , శ్రీనివాస్, మారావార్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మైలారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పునరుద్ధరణకు రూ.50 లక్షలు మంజూరు



ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం

ఆలయ కమిటీ సభ్యులకు ప్రొసీడింగ్స్ పత్రం అందజేసిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి

నిజామాబాదు రూరల్, సిరికొండ, ప్రజా జ్యోతి ధర్పల్లి మండలం మైలారం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పునరుద్ధరణ, అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.50 లక్షల నిధులను మంజూరు చేసింది. ఈ మేరకు నిధుల మంజూరుకు సంబంధించిన ప్రొసీడింగ్స్ పత్రాన్ని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి ఆలయ కమిటీ సభ్యులకు, స్థానిక సర్పంచ్ మధు నేతృత్వంలో అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధి, ఆధ్యాత్మిక కేంద్రాల పరిరక్షణకు పెద్దపీట వేస్తోందని అన్నారు. ప్రజల విశ్వాసాలకు ప్రతీకలైన ఆలయాల అభివృద్ధికి అవసరమైన నిధులను కేటాయిస్తూ, వాటి పునరుద్ధరణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని పేర్కొన్నారు.ఇందులో భాగంగానే భద్రాచలం ఆలయ అభివృద్ధికి రూ.200 కోట్లు కేటాయించడంతో పాటు, బాసర ఆలయ అభివృద్ధికి సైతం కోట్లాది రూపాయల నిధులను ప్రభుత్వం వెచ్చిస్తోందని వివరించారు. రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని పురాతన, చారిత్రక ఆలయాల అభివృద్ధికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందన్నారు.మైలారం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పునరుద్ధరణకు రూ.50 లక్షలు మంజూరు కావడం సంతోషకరమని, ఈ నిధుల్లో 10 లక్షలు గ్రామస్తులు సమకూర్చగా.. 40 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది..ఆలయ అభివృద్ధి పనులను చేపట్టి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. ఆలయాల అభివృద్ధి ద్వారా ఆధ్యాత్మిక సంప్రదాయాలను భావితరాలకు అందించడంతో పాటు గ్రామాల్లో భక్తి భావం, ఐక్యత మరింత బలపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.నిధుల మంజూరుకు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ఎమ్మెల్యే భూపతి రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు

రైతుల అభ్యున్నతే లక్ష్యంగా సహకార సంఘం సేవలు అందిస్తాం



పెంటాఖుర్ద్ పీఏసీఎస్ నూతన చైర్మన్‌గా శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ

బోధన్: బోధన్ మండల పరిధిలోని పెంటాఖుర్ద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన చైర్మన్‌గా శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. మాజీ చైర్మన్ అమర్నాథ్ బాబు నుంచి ఆయన అధికారికంగా బాధ్యతలు అందుకున్నారు.

ఈ సందర్భంగా నూతన చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో చైర్మన్‌గా అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమం, అభ్యున్నతే ప్రధాన లక్ష్యంగా సహకార సంఘం ద్వారా మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. రైతులకు ప్రభుత్వ పథకాలు, సహకార సంఘం సేవలు సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకుంటూ, సంఘం అభివృద్ధికి అందరి సహకారంతో ముందుకు సాగుతానని పేర్కొన్నారు. నూతన చైర్మన్, పాలకవర్గ సభ్యుల బాధ్యతల స్వీకరణ సందర్భంగా గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు, చిట్టెపు కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉద్యమ నేత శివసాయి పటేల్, గ్రామ పెద్దలు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆలయాల పరిరక్షణకు పాటుపడాలి



బీజేపీ అధ్యాత్మిక సెల్ సమావేశంలో ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 5 (ప్రజాజ్యోతి) : జిల్లాలోని ఆలయాల పరిరక్షణకు పాటుపడాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. బీజేపీ అధ్యాత్మిక సెల్ నూతన కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పడిన ఆధ్యాత్మిక సెల్ హిందూ ఆలయాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రధానంగా జిల్లాలో చారిత్రాత్మక ఆలయాలు ఎన్నో ఉన్నాయన్నారు. వాటి భూముల పరిరక్షణ చేపట్టాలన్నారు. ఆలయాలపై దాడులు వ్యతిరేక కార్యకలాపాలను ఎదిరించి ఆసరాగా నిలవాలని సూచించారు. హిందువులందరినీ కలుపుకొని సంస్కృతి, సాంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ఆలయాల భూముల కబ్జాలను ఆక్రమణలను అడ్డుకోవాలని తెలిపారు. అనంతరం నూతన కమిటీలను నియమకపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ అధ్యాత్మిక సెల్ రాష్ట్ర కన్వీనర్ సూర్య ప్రకాష్ రావు, కో కన్వీనర్ నిరంజన్ దేశాయ్, జాయింట్ కన్వీనర్ నవీన్, జిల్లా కన్వీనర్ మేఘా సుబేదార్, రాష్ట్ర సలహాదారు ఉదయ్ మహారాజు, జిల్లా కో కన్వీనర్ రాజేష్, చంద్ర కాంత్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న న్యాయమూర్తి సాయి శివకు ఘన సన్మానం



బోధన్: బోధన్‌లో న్యాయమూర్తిగా సేవలందించి, బదిలీపై భువనగిరికి వెళ్తున్న ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, ఫస్ట్ అడిషనల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ సాయి శివకు గురువారం ఘనంగా వీడ్కోలు సన్మానం నిర్వహించారు. బోధన్ కోర్టు భవన సముదాయ ప్రాంగణంలో న్యాయవాద గుమాస్తాల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి సాయి శివకు పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బోధన్‌లో న్యాయమూర్తిగా ఆయన అందించిన సేవలు, విధి నిర్వహణలో చూపిన నిబద్ధత, బాధ్యతాయుతమైన వైఖరి ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఆయనతో ఏర్పడిన అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. భువనగిరిలోనూ మరింత సమర్థవంతంగా సేవలందించి న్యాయవ్యవస్థలో మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాద గుమాస్తాల సంఘం సభ్యులు రఘుపతి భూమయ్య, శ్రీనివాస్, సందీప్, హన్మాండ్లు, జమీర్, అన్వర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బోధన్ డివిజన్‌లో వరి నాట్లకు సిద్ధమవుతున్న రైతులు



ఎల్‌నినో హెచ్చరికల నేపథ్యంలోనూ వరి సాగుకు సమాయత్తం

బోధన్ డివిజన్ పరిధిలో ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులపై హెచ్చరికలు వెలువడుతున్నప్పటికీ రైతులు వరి సాగుకు సిద్ధమవుతున్నారు. సంగెం, మినార్‌పల్లి, భవానీపేట శివారు ప్రాంతాల్లో రైతులు వరి నార్లు పోసేందుకు సమాయత్తమవుతున్నారు. ఒకవైపు రానున్న రబీ సీజన్‌లో ఆశించిన స్థాయిలో వర్షాలు కురిసే అవకాశాలు లేకపోవడం, భూగర్భ జలాలు అడుగంటడం, విద్యుత్ కొరత ఏర్పడే ప్రమాదం ఉందని ప్రభుత్వం, సంబంధిత అధికారులు ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచిస్తున్నారు. అయితే ఈ సూచనలు క్షేత్రస్థాయిలో రైతులకు పూర్తిస్థాయిలో చేరడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బోధన్ డివిజన్‌లోని పలు గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తగిన స్థాయిలో అవగాహన కల్పించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వ్యవసాయ శాఖతో పాటు విద్యుత్, రెవెన్యూ శాఖల అధికారులు కూడా రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు అందించడంలో చొరవ చూపడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వాతావరణ పరిస్థితులను, నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకోకుండా వరి సాగుకు సిద్ధమైతే భవిష్యత్తులో రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు గ్రామస్థాయిలో పర్యటించి రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించాలని, నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ఎంపికపై స్పష్టమైన సూచనలు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

బస్సులో మరిచిపోయిన రూ.87 వేల నగదును బాధితురాలికి అప్పగించిన పోలీసులు



బోధన్ పట్టణంలో నిజాయితీకి నిదర్శనంగా నిలిచిన ఘటన చోటుచేసుకుంది. నిజామాబాద్‌కు చెందిన సంధ్య అనే మహిళ బోధన్‌లోని బ్యాంకులో రూ.87 వేల నగదు డిపాజిట్ చేసేందుకు బస్సులో నిజామాబాద్ నుంచి బోధన్‌కు బయలుదేరారు.ఈ క్రమంలో గురువారం మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో షక్కర్‌నగర్ వద్ద బస్సు దిగే సమయంలో నగదు ఉన్న కవర్‌ను బస్సులోని సీటుపై మరిచిపోయి వెళ్లిపోయారు. అనంతరం విషయాన్ని గుర్తించిన బాధితురాలు వెంటనే బోధన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు.వెంటనే స్పందించిన బోధన్ పోలీసులు, దేగ్లూర్ వైపు వెళ్తున్న సదరు బస్సును గుర్తించి డ్రైవర్ సలీం, కండక్టర్ హనుమంతుల సహకారంతో బస్సులో తనిఖీ చేయించారు. ఈ తనిఖీల్లో రూ.87 వేల నగదు ఉన్న కవర్ లభ్యమైంది. అనంతరం బస్సు డ్రైవర్, కండక్టర్ సహకారంతో నగదును బాధితురాలు సంధ్యకు తిరిగి అందజేశారు. సమయస్ఫూర్తితో స్పందించి నగదును సురక్షితంగా తిరిగి అందించిన బస్సు డ్రైవర్ సలీం, కండక్టర్ హనుమంతులను బోధన్ ఎస్ఐ వెంకట్ నారాయణ అభినందించారు.

పేదలు, మహిళలు, రైతుల సంక్షేమానికి పెద్దపీట -- ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి

సిరికొండ మండల అభివృద్ధికి రూ.10 కోట్లతో పలు పనులకు శంకుస్థాపనలు

మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

సిరికొండ మహిళా సమాఖ్యకు రూ.2.02 కోట్ల విలువైన చెక్కు అందజేత

నియోజకవర్గంలో ఇప్పటికే 3 వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

విద్య, రహదారులు, క్రీడా ప్రాంగణాలు, మహిళా సంక్షేమానికి నిధులు





సిరికొండ, ప్రజా జ్యోతి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి విషయంలో ప్రభుత్వం ఎక్కడా వెనక్కి తగ్గడం లేదని స్పష్టం చేశారు. గురువారం సిరికొండ మండలంలో సుమారు రూ.10 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు, భూమిపూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.

మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు రోజులకే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ పథకం కోసం ప్రభుత్వం ఇప్పటివరకు సుమారు రూ.13 వేల కోట్లను కేటాయించిందన్నారు. మహిళలను కేవలం ప్రయాణికులుగా మాత్రమే కాకుండా ఆర్టీసీ బస్సుల యజమానులుగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఇప్పటివరకు రూ.70 వేల కోట్లకు పైగా వడ్డీలేని రుణాలు అందించామని పేర్కొన్నారు. మహిళలు చిన్నచిన్న వ్యాపారాలకే పరిమితం కాకుండా ఆర్టీసీ బస్సుల కొనుగోలు, పెట్రోల్ బంకుల ఏర్పాటు వంటి పెద్ద వ్యాపారాలు చేపట్టేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు హైదరాబాద్‌లోని శిల్పారామంలో స్టాళ్లు ఏర్పాటు చేసి మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు.

పేదలకు వైద్యం, విద్యుత్, ఆహార భద్రత

పేద కుటుంబాలకు వైద్యం భారంగా మారకూడదనే ఉద్దేశంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని తెలిపారు. అర్హులైన కొత్త కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు చేశామని, పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. ప్రతి పేద కుటుంబానికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే సుమారు 3 వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి పేదల సొంతింటి కలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతున్నామని అన్నారు.

రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

రైతులకు రుణమాఫీతో పాటు ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తూ కొనుగోళ్లు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రస్తుతం ధాన్యానికి రూ.3,500కు పైగా ధర లభిస్తుండటం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రానున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు రెండో పంటగా వరి సాగు చేయకుండా ఆరుతడి పంటల వైపు దృష్టి సారించాలని సూచించారు. కరువు పరిస్థితుల్లో పేదలకు ఉపాధి కల్పించేందుకు ఉపాధి హామీ పనిదినాలను పెంచి పనులు కల్పిస్తున్నామని వివరించారు.రూ.10 కోట్లతో సిరికొండలో అభివృద్ధి పనులకు శ్రీకారంసిరికొండ మండల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా సుమారు రూ.10 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు, భూమిపూజలు నిర్వహించారు.

వాటిలో ప్రధానంగా:

సిరికొండ ఆదర్శ పాఠశాలలో క్రికెట్, వాలీబాల్ క్రీడా మైదానాల ఏర్పాటుకు రూ.60 లక్షలు.కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ఏర్పాటుకు రూ.13.50 లక్షలు.కొండూరు పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.5 లక్షలు.పెద్ద వాల్గోట్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మౌలిక వసతుల కల్పనకు రూ.42.123 లక్షలు.సిరికొండ నుంచి చిన్న వాల్గోట్ మీదుగా ఆదర్శ పాఠశాల వరకు రహదారి నిర్మాణానికి రూ.15 లక్షలు.సిరికొండ మండల కేంద్రంలో శాఖా గ్రంథాలయ భవన నిర్మాణానికి రూ.44 లక్షలు.వీటితో పాటు మండలంలోని ఇతర అభివృద్ధి పనులకు కూడా శంకుస్థాపనలు నిర్వహించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు, క్రీడాకారులకు అవసరమైన మైదానాలు, గ్రామీణ ప్రాంతాలకు రహదారి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పనులు చేపడుతున్నామని తెలిపారు.

బీజేపీ, బీఆర్ఎస్‌పై ఎమ్మెల్యే విమర్శలు

కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు రాజకీయ విమర్శలకు దిగుతున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత తమపై ఉందని, ఎన్నికల్లో ఓట్లు వేసిన ప్రజలకు తమ పనితీరును వివరిస్తామని, ప్రతి నాయకుడికీ సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని హితవు పలికారు.

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పట్ల వివక్ష చూపుతోందని ఆరోపించారు. రాష్ట్రాల నుంచి వసూలు చేస్తున్న పన్నుల్లో తెలంగాణకు తిరిగి కేవలం 42 పైసల మేరకే కేటాయింపులు జరుగుతున్నాయని, గుజరాత్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాలకు భిన్నంగా నిధులు కేటాయిస్తున్నారని విమర్శించారు. తెలంగాణలోని సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా కల్పించకుండా రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నారని అన్నారు. తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచిన బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రయోజనాలను పక్కనపెట్టి ప్రధాని మోదీకి గులాంగిరీ చేస్తున్నారని విమర్శించారు.బీఆర్ఎస్, బీజేపీ రెండూ ఒకే విధంగా వ్యవహరిస్తున్నాయని, ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏర్పడిన కరువు పరిస్థితులకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని ఆరోపించడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. గత పదేళ్లలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేయడం వల్లే నేడు కరువు ప్రభావం ఎక్కువగా కనిపిస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు.

అవినీతి ఆరోపణలు నిరాధారం

తనపై ప్రతిపక్ష నాయకులు చేస్తున్న అవినీతి ఆరోపణలను ఎమ్మెల్యే తీవ్రంగా ఖండించారు. వైద్య వృత్తిలో కొనసాగితే సంపాదించుకోవడానికి ఎన్నో అవకాశాలు ఉన్నప్పటికీ వాటిని వదులుకుని ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. అలాంటి తనపై అవినీతి ఆరోపణలు చేయడం ప్రతిపక్షాల మూర్ఖత్వానికి నిదర్శనమని అన్నారు. సిరికొండ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.

మహిళా సమాఖ్యకు రూ.2.02 కోట్ల చెక్కు అందజేత

రాష్ట్రంలోనే అత్యధికంగా నిజామాబాద్ రూరల్ నియోజకవర్గానికి 128 మహిళా సంఘ భవనాలను మంజూరు చేయించామని ఎమ్మెల్యే గుర్తు చేశారు. మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ సందర్భంగా సిరికొండ మహిళా సమాఖ్యకు రూ.2 కోట్ల 2 లక్షల విలువైన చెక్కును ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి అందజేశారు. సిరికొండ మండల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవర్ధన్, నాయకులు ఉమ్మాజి నరేష్, గొల్ల ఎర్రన్న, బాకరం రవి,గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి, దేగం నర్సయ్య,నర్సారెడ్డి , చందర్ నాయక్, ఆయా గ్రామాల సర్పంచులు లతా-భాస్కర్, నర్సింగ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాదాపూర్ అయ్యప్ప సోసైటీలో సీఎం, ఆయన కుటుంబ సభ్యుల అక్రమ దందాలు

నెల రోజుల్లో అయ్యప్ప సోసైటీలోని అక్రమ భవనాలపై చర్యలు తీసుకోవాలి.

టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



హైదరాబాద్ : మాదాపూర్ అయ్యప్ప సోసైటీలో సీఎం, ఆయన కుటుంబ సభ్యులు అక్రమ దందాలు నడిపించారు. హైకోర్టు ఆర్డర్ ను లెక్కచేయకుండా అక్రమ పర్మిషన్లు ఇప్పిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చాక అక్రమంగా 500-700 వందల అక్రమ భవనాలు నిర్మించారని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అరోపించారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడారు. కవిత మాట్లాడుతూ ఎక్కువ దోపిడీ చేస్తే ప్రకృతి కూడా క్షమించదు.. శిక్షిస్తుంది . నెల రోజుల్లో అయ్యప్ప సోసైటీలోని అక్రమ భవనాలపై చర్యలు తీసుకోవాలి. లేదంటే మేమే వెళ్లి అక్రమ భవనాలకు రెడ్ మార్క్ వేస్తాం. హైదరాబాద్ నగరాన్ని ముఖ్యమంత్రి, ఆయన కుటుంబ సభ్యులు కామధేనువుగా వాడుకుంటూ అక్రమ సంపాదన పెంచుకుంటున్నారు. నగరంలో రోడ్లు, బస్తీ దవాఖాలు, మంచినీళ్లు సరిగా లేని పరిస్థితి పక్కన పెట్టి అక్రమ సంపాదనపైనే సీఎం దృష్టి పెట్టారు . నగరంలో ఎటు చూసినా భూములు, పర్మిషన్లు, టీడీఆర్ పేరుతో అక్రమ దందాలే కనిపిస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా అయ్యప్ప సోసైటీలో విచ్చలవిడిగా ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు అక్రమాలకు పాల్పడుతున్నారు. భూదాన్ ఉద్యమం స్ఫూర్తితో తెలంగాణ విద్యార్థులకు మంచి చదువు చెప్పించాలని అయ్యప్ప సోసైటీలో 150 ఎకరాలతో గురుకుల ట్రస్ట్ బోర్డు ఏర్పాటైంది. భూముల విషయంలో ట్రస్ట్ ఛైర్మన్ విఠల్ రావు వాటిని కాపాడేందుకు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేశారు. కానీ ఇప్పుడు అక్కడ పెద్ద ఎత్తున అక్రమ భవనాలను నిర్మిస్తున్నారు. గ్రైస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అయ్యప్ప సోసైటీలోని ఖానామెట్ లో 5 వందల నుంచి 7 వందల అక్రమ భవనాలు వచ్చాయి. ఇప్పుడు కూడా దాదాపు 80 భవనాలు నిర్మాణంలో ఉన్నాయి. కేవలం నోటరీ ద్వారా రిజిస్ట్రేషన్లు చేస్తూ...10 ఫ్లోర్ల వరకు పర్మిషన్లు ఇస్తున్నారు. రెండు భవనాల మధ్య కనీసం అగర్ బత్తి పట్టేంత స్థలం కూడా లేదు. అక్కడ పెద్ద కాలేజ్ లు, పీజీ హాస్టల్స్ నిర్వహిస్తున్నారు. ప్రతి భవనంలో సెల్లార్ కిచెన్ ఉందని అన్నారు. అక్కడ ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే పెద్ద ఎత్తున నష్టం జరిగే పరిస్థితి ఉంటుంది. అయిన సరే సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ ఏం చేస్తున్నట్లు? ఎందుకు తనిఖీలు చేయటం లేదు? మీ మీద ఎవరి ఒత్తిడి ఉందో చెప్పండి. ఎవరు మిమ్మల్ని ఆపుతున్నారు. సర్వే నంబర్ 11/ 18 నుంచి 44 వరకు వరుసగా అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు. సర్వే నంబర్ 12 లో 12 అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారు? ఈ విషయాలపై ఏ రాజకీయ పార్టీ ఎందుకు మాట్లాడటం లేదు ? ముఖ్యమంత్రి ఇంటికి దగ్గర్లో ఉన్న ఖానామెట్ లో అక్రమ బిల్డింగ్ నిర్మిస్తుంటే ఎందుకు ఆపటం లేదు. న్యూస్ పేపర్ అక్కడ ఉన్న అక్రమ భవనాలను గూగుల్ మ్యాప్ తో సహా ట్యాగ్ చేసి న్యూస్ రాసింది. దాన్ని నేను ట్యాగ్ చేసిన తర్వాత ఎంతో మంది మీడియా వాళ్లు ఆ న్యూస్ కవర్ చేసేందుకు వెళ్లారు. కానీ అక్కడ ఉన్న ఓనర్లు మీడియా వాళ్లను బెదిరిస్తూ భయపెడుతున్నారని అన్నారు. ఈ ప్రాంతంలో గ్రౌండ్ వాటర్ లేనందున ఒక్క ఇటుక కూడా పేర్చవద్దని హైకోర్టు ఆర్డర్ ఉంది. హైకోర్టు ఆర్డర్ ను కాదని ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలకు పర్మిషన్లు ఇస్తున్నారు. ముఖ్యమంత్రి సోదరులే దగ్గరుండి పర్మిషన్లు ఇప్పిస్తూ అక్రమంగా సంపాదిస్తున్నారని ఆమె ఆరోపించారు.

ప్రవల్లిక మృతి తర్వాత ఆర్టీసీ కీలక నిర్ణయం

హైదరాబాద్ : మహిళా కండక్టర్ ప్రవళిక మృతి తెలంగాణ ఆర్టీసీలో కీలక మార్పుకు దారితీసింది. ప్రయాణికుల భద్రతతో పాటు సిబ్బంది రక్షణకు సంస్థ కొత్త నిబంధన తీసుకొచ్చింది. ఇకపై ఆర్టీసీ ఆధ్వర్యంలో నడిచే అన్ని బస్సులకు తప్పనిసరిగా డోర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. డోర్లు పూర్తిగా మూసిన తర్వాతే బస్సులు కదలాలని ఆదేశించింది. డోర్లు లేని బస్సులను గుర్తించి వెంటనే వాటిని అమర్చాలని అధికారులకు సూచించింది.ఆర్టీసీ పరిధిలోని అన్ని రకాల బస్సులకు ఈ నిబంధన వర్తించనుంది. ఇప్పటివరకు డోర్లు లేకుండా నడుస్తున్న బస్సులను గుర్తించి తక్షణమే తలుపులు ఏర్పాటు చేయాలని సంస్థ ఆదేశించింది. ఇకపై బస్సు బయలుదేరే ముందు డోర్లు మూసి ఉన్నాయో లేదో సిబ్బంది నిర్ధారించుకోవాల్సి ఉంటుంది. ప్రవళిక మృతి నేపథ్యంలో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

క్రైస్తవ యువతులపై దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేయాలి



బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి నవంబర్ 5 నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలంలో అల్మాస్‌గూడలో క్రైస్తవ యువతులపై దాలికి పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ అల్మాస్‌గూడలో క్రైస్తవ యువతులపై దాడికి పాల్పడిన వారిని పోలీసులు తక్షణమే గుర్తించి అరెస్టు చేయాలని, వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ జిల్లా పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్.రెవ. పాస్టర్ ఆనంద్ సి సి ఓ సి కమిటీ చైర్మన్ అధ్యక్షులు జేమ్స్ సిసిఓసి కమిటీ జనరల్ సెక్రెటరీ పాస్టర్.రెవ. డి. సామ్యుల్ ట్రెజరర్ పాస్టర్ నోవా బాల్కొండ నియోజకవర్గ క్రిస్టియన్ డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షులు పాస్టర్ రాజరత్నం జనరల్ సెక్రెటరీ పాస్టర్ ఫిలోమోన్ ట్రెజరర్ పాస్టర్ సీయోను క్రైస్తవ హక్కుల రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు. డాక్టర్. రెవ. అశోక్ దైవ చిత్తం భీమ్గల్ మండల్ అధ్యక్షులు పాస్టర్ సుధాకర్ జనరల్ సెక్రెటరీ పాస్టర్ సామ్యూల్ వేల్పూర్ మండల్ అధ్యక్షులు పాస్టర్ నోవా జనరల్ సెక్రెటరీ ఐజాక్ కమ్మర్పల్లి అధ్యక్షులు పాస్టర్ అనంతరావు జనరల్ సెక్రెటరీ పాస్టర్ రణవీర్ బాల్కొండ అధ్యక్షులు పాస్టర్ కృపానందం జనరల్ సెక్రెటరీ పాస్టర్ సర్జన్ భీంగల్ మండల్ అధ్యక్షులు పాస్టర్ డేవిడ్ రాజ్ జనరల్ సెక్రెటరీ బ్రదర్ ఏలియా క్రైస్తవ సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు.యువతులపై జరిగిన దాడి ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. బాధిత యువతులకు తగిన న్యాయం కల్పించడంతో పాటు వారికి భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.మత సామరస్యానికి భంగం కలిగించే విధంగా వ్యవహరించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, సమాజంలో శాంతి భద్రతలను కాపాడాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని పేర్కొన్నారు.ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి బాధ్యులపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని క్రైస్తవ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతలూరు విద్యార్థికి ఘన సన్మానం



ప్రజా జ్యోతి నవంబర్ ఐదు నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి మండలంలో చింతలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చరిత్రను సృష్టించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10 వ తరగతి విద్యార్థి జే నితిన్ నిన్న జరిగిన 70 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వాలీబాల్ ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయికి ఎంపికయి పాఠశాల మరియు గ్రామానికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చిన నితిన్ ప్రతిభను కొనియాడుతూ గ్రామ సర్పంచ్ నాగుల శ్రీనివాస్ ప్రధానోపాధ్యాయులు లచ్చన్న అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ లక్ష్మి గ్రామ పెద్దలు పాఠశాల పేరెంట్స్ అధిక సంఖ్యలో పాల్గొని క్రీడాకారుడు నితిన్ ను విద్యార్థిలోని ప్రతిభను గుర్తించి శిక్షణ నిచ్చి ఉత్తమ క్రీడాకారుడిగా తీర్చి దిద్దిన గణిత ఉపాధ్యాయుడు గంట అశోక్ ని మరియు సంకీర్తన లను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ చింతలూరు గ్రామంలో మునుపెన్నడు లేనిది మా ప్రభుత్వ పాఠశాల నుండి రాష్ట్రానికి ఎంపికై గ్రామానికి వన్నెతెచ్చిన విద్యార్థిని , విద్యార్థి లోని ప్రతిభను గుర్తించి రాష్ట్ర స్థాయి క్రీడాకారుడిగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడు గంట అశోక్ ను అభినందించారు మరియు కష్ట పడి ఎంతో శ్రమించి ఉత్తమ ప్రతిభతో రాష్ట్ర స్థాయి కి ఎన్నికై గ్రామానికి గుర్తింపును తెచ్చిన విద్యార్థిని అభినందించారు కొనియాడారు మునుముందు ఇంకా ఉన్నత స్థానానికి ఎదగాలని మరెందరో విద్యార్థులు రాష్ట్ర , జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లచ్చన్న చైర్పర్సన్ లక్ష్మి ఉపాధ్యాయులు లిరాజేందర్,గంగారాం ,బలిరాం,శ్రీనివాస్ , రాజనర్సయ్య , పోశెట్టి, ఉమాదేవి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

నిర్మల్ జిల్లాలో బీఆర్ఎస్‌కు చేరికల జోష్

నిర్మల్ : నిర్మల్‌కు చెందిన నల్ల వినయ్ రెడ్డి బుధవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ నెల 11న నిర్మల్‌లో కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రైతు గర్జన సభ జరగనుంది. రైతు గర్జన సభకు పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చేలా బీఆర్ఎస్ నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు. సభ కంటే ముందే బీఆర్ఎస్ లో చేరికలు కొనసాగున్నాయి.

ఒకే రోజు రెండు ప్రమాదాలు

క్షేమంగా బయటపడ్డ ఎమ్మెల్యే వేముల

నల్గొండ : నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఒకే రోజు రెండు రోడ్డు ప్రమాదాలకు గురై తృటిలో బయటపడ్డారు. బుధవారం నకిరేకల్ నుంచి చిట్యాల వెళ్తుండగా వీరేశం ప్రయాణిస్తున్న ఫార్చ్యూనర్ కారును కార్నివాల్ కారు ఢీకొట్టింది. తరువాత అయన వేరే కారులో బయలుదేరారు. చిట్యాల నుంచి తుంగతుర్తికి వెళ్తుండగా క్రిస్టా కారును లారీ ఢీకొట్టింది. రెండు వరుస ప్రమాదాల నుంచి వేముల వీరేశం బయటపడ్డారు.

అమెరికా ఎన్నికల్లో హైదరాబాదీలు

సరిత ఓడారు... విజయ గెలిచారు

హైదరాబాద్ : అమెరికా మధ్యంతర ఎన్నికల్లో తెలుగు మూలాలున్న ఇద్దరు మహిళలు ఇప్పుడు వార్తల్లో నిలిచారు. మేరీల్యాండ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా పోటీ చేసిన హైదరాబాదీ అరుణా మిల్లర్ వరుసగా రెండోసారి విజయ దుంధుభి మోగించారు. న్యూయార్క్ అటార్నీ జనరల్ పదవి కోసం బరిలోకి దిగిన తెలుగు సంతతి మహిళ సరితా కోమటిరెడ్డి ఓటమిపాలు కావడం గమనార్హం. ఒకరు విజయంతో మరోసారి ఉన్నత పదవిని చేపట్టేందుకు సిద్ధమవుతుండగా.. మరొకరు ప్రజా సేవ కొనసాగిస్తానంటూ ఓటమిని అంగీకరించారు. అమెరికా రాజకీయాల్లో భారతీయ, ముఖ్యంగా తెలుగు మూలాలున్న మహిళల ప్రాతినిధ్యంపై ఈ ఫలితాలు మరోసారి చర్చకు దారితీశాయిమేరీల్యాండ్‌లో

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967